# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక





Visit TFAS Home Page http://www.tfas.net November – December 2007


**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Satya Nemana**
**32 Orchard Avenue West**
**Holmdel, NJ 07733**


KOLLI

PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick,
NJ 08901

**Return Service Requested**

# Booming Investments!!

# HYDERABAD PROPERTIES!

**PLOTS, FLATS, Independent Houses, LANDS**

**Commercial & Office Complexes**

**Lakshmi Realtors,** promoted by **NRIs from USA**, has been in the business since 1995 and made **excellent profits** for the investors. Our speciality and expertise is in **Hyderabad properties**

## *Hyderabad: The Most happening metropolis in India*

1. **Major MNC's: WIPRO, Infosys, GE, Dell, Satyam etc., are already set and planning very big expansions, creating hundreds of thousands of new jobs.**
2. **Here comes the Fab City & many others in IT, BPO, Education and Research.**
3. **The Wall Street Journal (The most prestegious business news daily in the world) identified *Hyderabad as the city to grow.***
4. **Home for ISB, IIIT, JNIDB, Dr. Reddy Labs,Bio-Technology Park etc.**

## *Invest in Hyderabad and get Profited !!!*

*Plots near new international Airport in Shamshabad at very reasonable cost. Please browse **www. lakshmirealtors.com** and click on the "plots near Shamshabad" for full information

***Maintanance of Properties in Hyderabad:** We do rent out, collect the rents and deposit in to your Bank Accounts for a small fee. **We protect your properties!**

***Correspond:***
**buy_sell@lakshmirealtors.com**

**Lakshmi Realtors**

***India:*** 8-3-945/A/12 Nagarjuna Nagar,
Ameerpet, Hyderabad - 73, A.P., India
**Tel:** 1-248-432-1850 (VOIP)
or 011-91-40-66615573 /72

***USA:*** 32969 Hamilton CT # G 100,
Farmington Hills, MI - 48334.
**Tel:** 1-248-324-0656.
or 011-91-40-66615573 /72

**Our website: www.lakshmirealtors.com**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

8 Norton Road, East Brunswick, NJ 08816

# తెలుగు జ్యోతి

సంపుటి : 24 సంచిక : 6

నవంబరు - డిసెంబరు 2007



**Board of Trustees 2006 & 2007**

**President**
*Ramakrishna Eleswarapu*
8 Norton Road
East Brunswick, NJ 08816
(732) 390-5776
president@tfas.net

**Vice-President**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-0509
vicepresident@tfas.net

**Secretary**
*V. Kumar Utukuri*
25 West Longview Road
Rockaway, NJ 07866
(973) 625-2190
secretary@tfas.net

**Treasurer**
*Rohinikumar Vemula*
1 Gina Court
East Hanover, NJ 07936
(973) 884-1633
treasurer@tfas.net

**Annual Events**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
srayapudi@gmail.com

**Youth Services**
*Premanand Nandiwada*
(732) 683-0827
neelun@yahoo.com

**Membership Services**
*Satya Nemana*
(732) 264-5756
membership@tfas.net

**IT Services**
*Anantha Sudhaker Uppala*
(732) 906-9460
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Pathanjali Kadiyala*
(609) 919-0680
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
Late Kidambi Raghunath



**Editor:** Murty P. Bhavaraju, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: Murty Bhavaraju, 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Anantha Sudhaker Uppala - Production Support; Radha Kasinadhuni - Essays & Community News; Syamala Dasika - Stories; Dr. Vaidehi Sasidhar – Poems.
**Editorial Committee:** Ramakrishna Eleswarapu, V. Kumar Utukuri


## మా మాట

"మారచనల inventory తక్కువ" అని క్రితం సంచిక 'మామాటలో' రాసి, ఎవరు చదువుతారు ఈవిషయాలు ఈ 'బిజీ' కాలంలో అనుకున్నాను. వేణు ఓరుగంటి చదివి ఏమిచేస్తేబాగుంటుందా అని ఆలోచించి, మనరచయితలకు ఉత్సాహము కల్గించే ఒక ప్రత్యేక సంచిక ప్రచురించమని సలహా ఇచ్చారు. సంపాదకవర్గము, తె.క.స. ట్రస్టీలు తెలుగు కళా సమితి 25వ సంవత్సరం లో అడుగుపెడుతోన్న సందర్భంలో ఈ ప్రత్యేక సంచిక మీకు అందజేయాలని నిశ్చయించారు.

మన ప్రత్యేక సంచిక వివరాలు -- theme, రచనల పోటీలు, బహుమతులు, పేజీ పరిమితులు 21వపేజీలో చూడండి. మీరచనలను February 15, 2008 లోపుగా మాకు పంపండి. Theme గురించి వేణుగారితో మాట్లాడండి అవసరమైతే. ఇతర ప్రశ్నలకు నన్ను సంప్రదించండి.

మరొక ముఖ్య విషయం: ఈ ప్రత్యేక సంచిక ప్రచురించడానికి, బహుమతులకి మన

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From the President | 5 |
| Sankranti Flyer | 6 |
| మెఱుపులు -- వేమూరి వేంకట రామనాథం | 7 |
| గీత - యేలూరిపాటి ఆంజనేయశర్మ | 11 |
| జీవస్వరాలు-మాలెంపాటి ఇందిరాప్రియదర్శిని | 15 |
| తెలుగు జ్యోతి ప్రత్యేక సంచిక | 21 |
| వచనకవిత్వం-తిలక్ - డా. వైదేహిశశిధర్ | 22 |
| నిద్రపోతున్నసత్యాలు-ఎస్.వి.రామారావు | 28 |
| అన్నీప్రశ్నలే! - రాధిక నోరి | 30 |
| Missing in TFAS Roste - Help! | 38 |


**ముఖచిత్రం:**
**అభిసారిక - భమిడిపాటికామేశ్వరి**

తె.క.స. తెలుగు జ్యోతి monthly budget సరిపోదు. మీలో కొందరు తెలుగు జ్యోతికి ఎటువంటి సహాయం చేయగలం అని నన్ను అడుగుతూ ఉంటారు. ఈ ప్రత్యేక సంచిక అవకాశంతో మీసహకారం మీకు తోచినంత విరాళంగా కోరుతున్నాను. Please send your donation by a check payable to TFAS. Write 'Telugu Jyothi Special Issue' in the Memo for accounting. Thank you in advance! -- భావరాజు మూర్తి

See page 5 for advertisement donations.
The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS.

# Global MD Services

*Security Camera's, IT, Medical Billing & More*



**Lowest Prices Around!**

## We specialize in:

- Security Systems installation
- Home Theater Systems installation
- Sound Systems installation
- DVR System installation
- Web Design

**Free Estimates!**

**Quality Service!**



www.globalmdservices.com

**Phone:** 732-616-5228
**Fax:** 253-660-5228
E-mail: victor.mitra@gmail.com



# Bayshore Ophthalmology, LLC

## Surekha Collur, MD, FRCS

**Board Certified Ophthalmologist**
**Fellowship Trained in Glaucoma**

**Introducing Our New Associate**

## Christopher Lutz, OD

**Therapeutic Optometrist**

**CATARACT * GLAUCOMA * EYELIDS**
**LASIK/PRK * MULTIFOCAL LENS IMPLANTS**
**Visit Our Onsite Optical Shop**
**Payment Plans for Lasik**
**Evening Hours and Saturdays**
**www.bayshoreophthalmology.com**

**721 North Beers Street, Holmdel (732) 264-6464**
**620 Shrewbury Ave, Tinton Falls (732) 842-2288**

## From the President ....

పాఠకులకు నమస్కారం. నవంబర్ 18న జరిగిన మన సమితి దీపావళి కార్యక్రమంలోని మూడు భాగాలు- కూచిపూడి నాట్యగురు శ్రీ పసుమర్తి వేంకటేశ్వర శర్మ గారి "మహిషాసురమర్దిని" నృత్యనాటిక, ప్రఖ్యాత సినీనటుడు శ్రీ కోట శ్రీనివాసరావుగారి హాస్యంతో కూడిన ప్రసంగం, శ్రీమతి అనీతాకృష్ణగారి గానం ప్రేక్షకుల మన్ననలనందుకొన్నాయి. అనుకొన్న సంఖ్యలో సభ్యులు రాకపోవటం నిర్వాహకులకి కొంచం నిరాశ కలిగించిందంటే సత్యదూరం కాదేమో! భవిష్యత్తులో మిమ్మలని ఎక్కువగా ఆకర్షించే కార్యకలాపాలేమిటి అనే అంశం పైన మీమనోభావాలు తెలియజేస్తే అందుకు తగ్గట్టు కార్యక్రమరూపకల్పన చేయవచ్చు.

మనసమితి సహాయంతో ఏటా జరిగే "విగేశ్న ఫౌండేషన్" వారి విరాళవిజ్ఞప్తి ఉషాకిడాంబి చాలా చాకచక్యంతో నిర్వహించింది. పిల్లలను పోగుచేసి, పూర్తిగా వాళ్ళద్వారా కార్యక్రమం విజయవంతంగా నడిపించింది. "సెభాష్ ఉషా"!

1984 లో స్థాపింపబడ్డ మనసమితి 2008లో 25వ వసంతములో అడుగిడుతుంది. ఈ సందర్భంగా తెలుగుజ్యోతి ప్రత్యేక సంచిక ఉగాదికి వెలువడుతుంది. వివరాలు సంపాదకవర్గం తెలియజేస్తుంది. మీ సలహాలు, సహాయం అందచెయ్యమని నాఅభ్యర్థన.

సంక్రాంతి పిల్లల వేడుకలు జనవరి 26న. పెద్దసంఖ్యలో వచ్చి చిన్నారులని ప్రోత్సాహించండి. బొమ్మలకొలువు పోటీలు ఈసారి కొత్త ఆకర్షణ.

ఉగాది వేడుకలు ఏప్రిల్ 19న. ఈ-మెఇల్లో వివరాలు పంపుతాము. మీకు ప్రస్తుతం సమితి ఈ-మెఇల్ రావటంలేదంటే ఈపత్రిక మీచిరునామతో ఉన్న మెంబర్ నంబర్ పొందుపరిచి సత్య నేమనగారికి మెఇల్ పంపండి.

ఏరంగంలోనైనా తెలుగు వారు సాధించిన విజయాలు, ప్రపంచం వారి ప్రతిభని గుర్తించడం మనకు సంతోషదాయకం, గర్వకారణం. మీరు మల్లి మస్తాన్‌బాబు పేరు విన్నారా? ఏడు ఖండాలలో అత్యున్నత శిఖరాలన్నిటినీ 7 నెలల వ్యవధిలో ఆరోహించి కొత్తప్రపంచరికార్డు స్థాపించిన ఘనత ఇతనిదే! ఇంకొకచెప్పుకోదగ్గవిషయం, ఇతను కేవలం గొప్ప క్రీడాకరుడే కాదు. ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీ ఖరగపూర్, ఐఐఎం, కొల్కతాల పట్టభద్రుడు. ఇతని వివరాలు వెబ్‌లో చదవవచ్చు.

- Ramakrishna Eleswarapu

## TFAS Essay Contest

In 2006 TFAS decided to honor the memory of Dr. Yellapragada Subbarow, a great medical researcher who worked at Harvard University and Lederle Laboratories. To stimulate participation by Telugu youth in TFAS activities, and to make such an effort intellectually challenging, an essay contest with handsome amounts in prize money was announced in Telugu Jyothi. The topic for the essay (in English) was *"The introduction and advances of modern western medicine and pharmaceuticals in the developing world are a threat to traditional medicine"* Dr Ramakrishna Seethala, an eminent pharmaceutical researcher and past president of TFAS, was designated the coordinator and judge for the contest.

When the original deadline of Jan 31, 2007 did not elicit a substantial number of entries, the deadline was extended to October 31, 2007 to enable the high school students to have more time during summer vacation months to research the topic and submit their entries. In spite of the extended deadline, Dr. Seethala received only 3 entries.

Dr Seethala has observed that " *all the three entries for this contest were not of a caliber meriting the first, second or third prizes as announced. The essay by Himabindu Angara is awarded a consolation prize. The other two entries by Avinash Gabbeta and Sangita Kanumalla which were received earlier were given participation awards in recognition of their efforts. My congratulations to the participants and I look forward to greater participation in future competitions. TFAS appeals to its members to be more proactive and participate in great numbers in TFAS activities and encourage their children to be aware of TFAS and its activities as the children will have to carry on this organization in future."*

TFAS trustees thank Dr. Seethala for his efforts in choosing an interesting topic for the essay and conducting the contest and evaluating the entries.


**Annual Advertisement Rates**

Half page inside: $200 (one issue: $50)
Half page inside ad and sponsor half page for articles): $300
Full page inside: $400 (one issue: $100)
Full page inside front or back cover: $500
Full page outside back cover: $600
Sponsorship without advertisement:
Full page per year: $200; Full magazine per issue: $600
Thanks for sponsoring full page for a year with a contribution of $200:

- ✓ Radha Narumanchi in honor Carnatic musicians.
- ✓ Vaidehi Sasidhar in memory of her grandmother Chepuru Saraswati Devi.
- ✓ Bharati Bhavaraju in memory of her parents Turaga Ramarao and Lalita.

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

Invites you for

# Sankranthi Celebrations

# సంక్రాంతి వేడుకలు

On Saturday, January 26, 2008, 11 - 6 PM

**(An Exclusive Program for Children)**

At Sri Venkateswara Temple Auditorium, Bridgewater, NJ







బొమ్మల కొలువు పోటీలు - ముగ్గుల పోటీలు

To participate, click on "Enroll Participants" link at www.tfas.net

Fill-in the form and submit on web

All completed registrations should be received by Jan 6, 2008

Check your e-mail for confirmation of registration by 10 PM Jan 8, 2008

*Eligibility: Parents of participants should be TFAS members by Jan 26, 2008*

**Competitions in following categories**

Bommala Koluvu (Families) - you can arrange toys in 3 steps, each step about 3 feet

Rangoli (Adults & Children) - we will provide paper (11x17), crayons & pencils

Fancy Dress, Mono Action (Children)

**Participation in Following Categories**

Vocal (Classical, Folk and Light music)

Dances (Classical, Semi-classical and Folk), Instrumental Music

Light Meal is served during the Program

**Entry Donation: $10** (Participants & Children under 5 are free)

All the participants will be awarded with Trophies.

Winners of competitions will receive prizes.

For more details please call, or visit TFAS Web Site @ http://www.tfas.net

| | | | | | |
|---|---|---|---|---|---|
| Ramakrishna Eleswarapu | 732 390 5776 | Sunitha Kanumuri | 732 366 0509 | Sudhakar Rayapudi | 973 208 8957 |
| Anantha Sudhaker Uppala | 908 251 5330 | Kumar Utukuri | 973 625 2190 | Patanjali Kadiyala | 609 919 0680 |
| Rohinikumar Vemula | 973 884 1633 | Satya Nemana | 732 762 7104 | Prem Nandiwada | 732 683 0827 |

# మెఱుపులు: అదృష్టం

- వేమూరి వేంకట రామనాథం

ఇది సెప్టెంబరు 2, 2007 నాడు అకాల మేఘం వంటి నాఅనుభవం నుండి తళుక్కుమన్న మెఱుపు. ఆనాడు ఫ్లషింగ్ లో గణేశ దేవాలయం సమీపంలో ఒక పుణ్యస్థలంలో శ్రీనివాస కల్యాణం జరుగనున్నదని యెంతో ఆతృతతో, ఉత్సుకతతో బయలుదేరి వెళ్ళాను. అయితే అసాధారణమైన పొరపాటు ఒకటి జరిగింది. ఆశుభారాధన జరిగే స్థలం గూర్చిన వివరాలు సరిగా సేకరించక, "బహుశః" ఇక్కడనే అని ఒక స్థలానికి వెడితే, అక్కడ వేంకటేశ్వరుని వివాహ సందర్భమైన హడావుడి యేమీ లేదు. అది ఆవివాహప్రదేశం కాదని మాత్రం తెలిసికొన్నాను. ఆక్షణంలో మఱొక మార్గం తటాలున స్ఫురించక, ప్రక్కనే యున్న మామూలు గుడికి - గణేశాలయానికి - వెళ్ళి, అక్కడ నిల్చియున్న వేంకటేశ్వరస్వామి కెదురుగా చతికిలపడ్డాను, ఆయనను తలుచుకొంటూ. ఎక్కడైతేనేమి, యీయనదే గదా ఆపరిణయోత్సవం అని కొంత మనస్సును దిట్టపఱుచుకొన్నను.

మనసులోని ఊపు ఆగక ఒక మారు ఒక మిత్రుని సెల్ కు ఫోన్ చేశాను. ఆయన అక్కడే ఉన్నారని నాకు తెలుసు. కాని ఆ సెల్ పెండ్లి వేడుకలలో మునిగిపోయినట్లుంది. నాకేమీ తిరుగు సమాధానం రాలేదు. ఇక్కడ జరుగుతున్న భజనలు ఆలకిస్తూ, ఆనందిస్తూ, కొంతసేపయిన పిదప ప్రక్కనే యున్న "దోసెహట్"కు వెళ్ళి, తిరిగి వచ్చి, మఱు అదేస్థానంలో కూరుచ్చున్నాను. కనులు మూసుకు ఆయనను తలచుకుంటూ, మధ్యమధ్య ఎదురుకుండా నిల్చిన ఆయనను చూస్తూ, కాలంబుచ్చుతున్నాను. ఱెప్పలు మూసుకొంటూ ఉన్న నాప్రక్కన ఒక పండుముత్తైదువు నిల్చి యుండటం నేను తక్షణం పసికట్టలేదు. ఒకటి రెండు క్షణాలపిదప ఆమె నావంక చూస్తూ, చిఱునవ్వు సూచించే ముఖసామరస్యంతో పలకరించింది, "ఎలా ఉన్నారు" అంటూ. నేను సాధారణ సమాధానం ఇచ్చేలోగానే ఆమె అన్నది, "మిమ్మల్ని ఇందాకటి నుండి చూస్తున్నాను ఒక్కరు కూర్చుండి, ఏదో అశాంతి ముఖంలో కనిపించే లాగా ఉన్నారు." నేను లేచి, "అవునండీ" ఈ ఉదయం బయలుదేరి కనుల పండువుగా చూడ తలచిన శ్రీనివాస కల్యాణం చూసే అదృష్టం నాకు లేకపోయిందండీ. మీరు --- "

అనగానే ఆమె అందుకుంది. "మీరు నన్ను ముప్పది ఏండ్ల వెనుక చూసి యుంటారు. మీ సతీమణి చంద్రావతి, కాకర్ల లక్ష్మి, మొదలయిన వారితో కలిసి గుళ్ళో కూర్చుండి, తెలుగు గ్రంథాలయం కోసం పుస్తకాల జాబితాలు మొదలయినవి వ్రాయిస్తూ ఉండేవాళ్ళం. మీ అబ్బాయి కృష్ణ కూడ మాకు బాగా తెలుసు. అప్పుడప్పుడు మాయింటికి వస్తూ ఉండేవాడు. మావారు డాక్టరు. రిటైర్ అయినారు. అరుగో అక్కడ నిల్చున్నవారే. మీ "మెఱుపులు" చదువుతూ ఉంటాను."

ఇరువురము ఆయన వైపు చూశాం. ఆయన చిఱునవ్వుతో మావైపు వస్తూ ఉండగా, నేను ఆమె తో అన్నాను, ఆ కల్యాణం ఎక్కడ జరుగుతున్నదో దృఢంగా తెలియక, ఒక చోటకుపోయి అక్కడ కాదని కాదని తెలిసికొని, ఇక ఏమీ చేసేది లేక ఇక్కడ కూర్చుండి, ఆశ్రీనివాసునే యీ గంభీర విగ్రహంలో చూస్తూ, కూర్చుండి పోయాను."

ఆమె వెంటనే అన్నది,"ఆ కల్యాణం ఇక్కడేనండీ దగ్గఱలోనే - కిసెనా బులెవార్డు మీద. మిమ్ము తీసుకువెళ్ళగలం, మావారి కారులో." ఆయన ససమ్మతిగా మావంక చూశారు. "అంతకన్న ఆనందమా" అంటూ నేను వారితో పాటు ముందంజవేశాను.

మేము కల్యాణ స్థలానికి వెళ్ళేసరికి - మేము అనుకొన్నట్లే - కల్యాణమే కాదు భోజనాలు కూడ అయిపోయినాయి. కల్యాణోత్సవ కర్తను చూసి బిడియంగా నవ్వుతూ నేను అన్నాను, బయలుదేరటం ఎంతో ఉదయాననే, కాని అదృష్టం లేదు" అని జరిగిన కథ అంతా కుప్తంగా వినిపించాను. ఆయన అభయసూచకంగా చిఱునవ్వు ప్రకటిస్తూ అన్నారు, "అంతగా అదృష్టం లేదని యెందుకు అనుకోవాలి? పైకిపోయి కల్యాణమందిరం మొదలయినవి చూసిరండి" అన్నారు.

**Aravind Doshi, M.D.**
(Gujarati & Hindi)

**Aparna Chandrasekaran, M.D.**
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

**Office Hours:**
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

నాలో తొలి భావ పరంపర యిలా ఉంది. సరే పైన ఆశ్రీనివాసుని విగ్రహం, పద్మావతి విగ్రహం చూస్తాను. కాని వివాహం జరిగేముందు, దానికి వలసిన సిరి తనకు దక్కుతుందో లేదో అని కలవర పడుతున్న శ్రీనివాసుని ముఖం గాని, తన పెండ్లి కూతురు స్థాయికి తగిన సౌభాగ్యం తనకు దక్కి పెండ్లి పీటల మీద కూర్చున్న శ్రీనివాసుని తృప్తిమంతమైన వదన సౌకుమార్యం గాని , చూడలేనే; ఇప్పుడు పెండ్లి అయిన ఆముఖంలో ఆకళలు కనిపించేవే; అవి కూడ కన్గొని ఆనందించే అవకాశం పోయిందే, అనుకుంటూ కల్యాణ మందిరానికి వెళ్ళాను. శ్రీనివాసుని దివ్యమంగళ విగ్రహం చూశాను. అందులోని ముందటి కళలెలాఉండి యున్నాయో మాత్రం చూపుల కందలేదు.

ఈ విధమైన భ్రమాంకిత భావపరంపరలో ఉన్న నాకు కను విప్పు కలిగి నట్లు అనిపించింది. ఆభగవంతుని కూడ మన లాగా మానవమాత్రుని విధంగా మనసులో చిత్రించుకొని, ఆయనకు ముందు ధనం లేదే అన్న చిన్నతనం, తరువాత తగిన సిరి కలిగినదన్న ప్రమోదం, ఎట్ట కేలకు తాన్ వలచి వలపించుకొన్న పద్మావతిని భార్యగా పొందిన సంతోషం, మన ఊహలలోనే చిత్రించుకొంటున్నా మనిపించింది. నేను వెనుక "సన్నుతి" పద్యకావ్యంలో వ్రాసిన "సుప్రభాతము" సందర్భం గుర్తు వచ్చింది. ప్రతి ఉదయం నిద్ర నుండి వేంకటేశ్వరుని మనం లేపటానికి సుప్రభాతం రాగయుక్తంగా ఉచ్చరిస్తూ ఉండటం ఆయన మఱునాటికి సంపాదన కార్యక్రమం బట్టి తగినంత వేకువనే ఆయనను లెమ్మని హెచ్చరించటం గూర్చి వ్రాశాను.

చ. అది భ్రమగాని సత్కవి మహర్షుల కల్పనగాని, మంగళ
ప్రదముగ నిన్ను తమ్ము వలె భావన జేయు ప్రజోహగాని, యీ
పదియును నాల్గు లోకముల భావిభవమ్ములు దిద్దు నీయెడన్
నిదురయు జాగృతి స్థితియు నెట్లగు భిన్నదశల్ మహాప్రభూ.

ఈ విధమైన చింతన మనకు సహజమేగాని, అది భగవంతుని నిజంగా నిద్ర లేపటమా?

మెల్లగా క్రిందకుదిగి ఆఉత్సవకర్త వంక కృతజ్ఞతా పూర్వకంగా చూశాను. ఆయన, ఆయన భార్య, ఉండండి, మీరు భోజనాల సమయానికి రాలేదు. ఈ ప్రసాదం - కూరలు మొదలయినవి - కట్టి యిస్తాము. తీసికొనిపోయి యింటిలో సాయంత్రం భుజించండి" అన్నారు.

నన్ను అక్కడకు దయతో తీసుకువచ్చిన సత్పురుషుడు తన డ్రైవింగు సీటులోనే బైట కూర్చుని యున్నారు. కనిపించేలా యన సతీమణి నన్ను అక్కడకు తీసుకువెళ్ళింది. వారు నన్ను తిరిగి గణేశాలయం దగ్గఱ దింపారు.

ఈ అనుభవం మనసులో మననం చేసికొంటూ ఈ నాటి అదృష్ట విశేషాలను వివిధంగా అర్థం చేసికొన జూచాను. దశాబ్దాలుగా చూడని మిత్రులను ఆకస్మికంగా చూడటం సంభవించింది. వారి పురాతన విషయనివేదనలను విని ఆనందించే అవకాశం కలిగింది. ఎంతో మైత్రీ భావంతో నేనెన్నడు చూసి యెఱుగని విశ్రాంతవైద్య పుంగవుడు నన్ను తన కారులో కల్యాణస్థలానికి తీసికొనివెళ్ళి, తిరిగి నన్ను గుడియొద్దదింపాడు. కల్యాణ స్థానానికి వెళ్ళలేదే అన్న బెంగ చెదరిపోయింది, సరియైన వేళకు చేరలేక పోయినా, అతి రుచికర మైన భోజనం ఇంటికి తెచ్చుకొని తినే అవకాశం కలిగింది, కల్యాణకర్త సద్భావం వల్ల.

ఆయన "అదృష్టం లేదని యెందుకు అనుకోవాలి" అన్న వాక్యంలోని అర్థం పదేపదే తర్కించుకొనే అవకాశం కల్గింది.

వ్యాసం ముగింపులో "అదృష్టం "అన్న శబ్దానికి శబ్దరత్నా కరంలో గల రెండు అర్థాలను నివేదిస్తాను. ఒకటి "చూపబడనిది" యని. కల్యాణస్థలం దొరకక ఆశవదలుకొని యుండటం అన్న వేదన, కొంతగానైనా తొలగిన మార్గం, ముందు చూచినది, యెఱిగినది కాదుగదా. రెండవ అర్థం "భాగ్యము"అని. ఇది యెంత సవ్యమైన భావమో! ఎంతో తహతహ లాడిన కల్యాణప్రదేశ దర్శనం భాగ్యమే గదా. దశాబ్దాలుగా కలియని మిత్రులను ఆకస్మికంగా కలిసికొనటం, వారి దయాస్వభావం వల్ల ఆదర్శనావకాశం కలగటం భాగ్యమే గదా. తప్పిపోయిన దనుకున్న భగవత్ప్రసాదం లభ్యమవటం కూడ భాగ్యము గదా.



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

Century 21
Real Estate for Your World

***Meet Rajagopal Kanukollu.........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances


## గీత -పాలనాదక్షత -2

- యేలూరిపాటి ఆంజనేయశర్మ

సరే. సంజయుడు చూసింది చూసినట్లు ప్రత్యక్షవ్యాఖ్యానం చేస్తున్నాడు. వింటున్నాడు ధ్రుతరాష్ట్రుడు. అక్కడ-

పాండవుల సైన్యాన్ని చూసిన దుర్యోధనుడు ద్రోణుని సమీపించి ఇలా అన్నాడు, "ఆచార్యా, ధ్రుష్టద్యుమ్నుడు వ్యూహం పన్నిన పాండవుల సైన్యాన్ని చూడండి. ఈ సైన్యంలో శూరులు, ధనుర్విద్యానిపుణులు, యుద్ధంలో భీమార్జునులతో సమానులు, సాత్యకి, విరాటుడు, ద్రుపదుడు, ధ్రుష్టకేతువు, చేకితానుడు, కాశీరాజు, పురుజిత్, కుంతిభోజుడు, శైబ్యుడు, యుధమన్యుడు, ఉత్తమౌజుడు, అభిమన్యుడు, ఉపపాండవులు ఉన్నారు. వీరంతా మహారధులే.

ఇక మన సైన్యాన్ని గురించి చెబుతాను. మీరు, భీష్ముడు, కర్ణుడు, క్రుపాచార్యుడు, అశ్వద్ధామ, వికర్ణుడు, సౌమదత్తి--- ఇంకా చాలామంది ఉన్నారు.

"అన్యేచ బహతశ్శూరాః, మదర్ధేత్యక్త జీవితాః
నానా శస్త్ర ప్రహరణాః సర్వేయుద్ధవిశారదాః"

(ఇంకా అనేకమంది శూరులు నాకోసం జీవితాలపై ఆశ వదలి నానా శస్త్ర నిపుణులై యుద్ధవిశారధులై ఉన్నారు.)

ఈ శ్లోకంలో "మదర్ధే" (నాకోసం) "త్యక్తజీవితాః" (జీవితాన్ని వదలినవారు-వదలటానికి సిద్ధంగాఉన్నవారు) అనే రెండు మాటలు ఆలోచించదగ్గవి.

మదర్ధే- ను పరిశీలిస్తే, పదకొండు అక్షౌహిణీలను తనపక్కనుంచుకొన్న దుర్యోధనుడు వారికే స్ఫూర్తినిచ్చి తనపక్కన నిలిపాడన్నది చూడాలి. కేవలం "తనకోసం". అంత సైన్యానికి స్ఫూర్తి కేంద్రం 'తాను'. కేవలం తనే. అది, అధికారంలో ఉండటంవల్లనో, ధనబహుమానాదులిచ్చో, రాజకీయచతురతతోనో ఎలా సాధించాడనేది వేరే సంగతి.

మొత్తం మీద చూస్తే, ఒకవేళ మొదటి రోజు యుద్ధంలోనే 'తాను' గనుక కనుమరుగైతే, వారు ఇంకెవరికోసం పోరాడాలి? సమాధానం లేదు. అటువైపు చూస్తే, శ్రీ కృష్ణుడు అర్జునుని ధర్మం కోసం పోరాడమంటున్నాడు. ఒకవేళ మొదటి రోజు





# *Tulip Travel*

**Ph. (973) 457-5450; fax: 908-879-8620; tuliptravel@gmail.com, www.tulipfly.com**

**Please call us and enjoy hassle free holidays to exciting destinations.**

**Crusie Packages, International and Domestic packages**
**to Caribbean, Mexico, Hawaii, Europe, Canada, Australia, New Zealand, China, and USA.**

**Airline, Hotel and Car reservations at all the destinations.**

**Call**

**Anita**

**Please make use of our professional services the next time you are making vacation/travel plans.**

**5 Heath Dr, Chester NJ 07930**

[redacted]

**NJ / NY Properties**

Residential and Commercial

For our Latest Rates Visit:

**www.columbiamtg.com**

**Contact: Anil Agrawal**

Most trusted name in business for 14 years!!

No Surprises at Closing. Guaranteed!!

**(609) 799-5639**

E-mail: loan@columbiamtg.com

5 Brians Way, Princeton Junction, NJ 08550

Licensed Mortgage Banker, NJ Dept. Of Banking & Insurance. Registered Mortgage Broker, NY Dept. of Banking.



**THIS PAGE IS SPONSORED BY PROGRESSIVE REALTY PARTNERSHIP**

# PROGRESSIVE REALTY PARTNERSHIP

**Dr. H. S. Gopalaswamy**
**33 King Arthur Ct., New City, NY 10956**
**Phone: (845) 708-0011**

**Mr. Venkaiah Dama**
**46-32 Kissena Blvd. 2nd Floor, Flushing, NY 11355**
**Phone: (718) 886-1034**

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**
Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**
Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years

ధర్మజునికేమైనా అయితే, యుద్ధం మాత్రం ఆగదు. ధర్మం కోసం- అది సాధింపబడేవరకు కొనసాగుతూనే వుంటుంది. అది ధర్మయుద్ధం.

సారాంశం ఏమంటే, సాధించదల్చుకొన్న లక్ష్యానికి కేంద్రబిందువు పరిమితం కాకూడదు. ఉజ్వలము, ఉదాత్తము అయినప్పుడే నిరంతర స్ఫూర్తిదాయకమౌతుంది. అందుచేత నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకోదల్చుకొన్న వ్యక్తి సీమతం కాని "స్ఫూర్తికేంద్రాన్ని" ఉజ్వలంగా సమాజం ముందు ఉంచగలగాలి. అపుడే తన అనుచరులు, సహచరులు అంతా ఆ స్ఫూర్తికై పని చేస్తారు, పోరాడతారు, సాధిస్తారు.

'త్యక్తజీవితాః' అన్న పదాన్ని చూస్తే, జీవితాన్ని త్యాగం చేయటం అనేది ఆదర్శంలా అనిపించినా, అవశ్యాచరణీయమేం కాదు. విజిగీషుప్రవృత్తిని పెంచే నాయకుడు, విజయాన్ని సాధించగల్గుతాడు తప్ప ప్రాణత్యాగాన్ని ఆదర్శంగా నూరిపోసే నాయకుడు ఫలితాన్ని పొందలేడు. పొందినా, అది ప్రాణత్యాగమే కావచ్చు. అదే జరిగిందికదా!

భీష్మరక్షితమైన మన సైన్యం అపారం. భీమరక్షితమైన పాండవసైన్యం పరిమితం.

ఇక్కడ కూడ ధుర్యోధనుడు తలలు లెక్కబెట్టుకున్నాడు తప్ప గుండెలు చూడలేదు. తుపాకుల సంఖ్య చూసి మురిసిపోయాడే తప్ప తుపాకిని పేల్చే గుండె సంగతి ఆలోచించలేదు. కనుకనే తమది అపారమైన సైన్యంగాను, పాండవులది పరిమితం గాను భావిచాడు.

నాయకుడు ఆలోచించవలసింది తన అనుచరగణం సంఖ్యను గూర్చిగాదు, వారి సామర్థ్యాన్ని గురించి. రాశిని గూర్చి కాదు, వానుని గూర్చి. పరిమిత సైన్యానికే విజయం దక్కిందనేది మనకు తెలుసు. పైగా దుర్యోధనుడు శత్రు సైన్యాన్ని భీమ రక్షింతంగా తలచాడు. అతని గుబులంతా భీముడి పైనే. రాజు కావలిసిన ధర్మజుడుండగా, సేనానాయకుడు ధ్రుష్టద్యుమ్నుడుండగా, సవ్యసాచి ధనంజడుండగా, అన్నిటికీ మించి శ్రీ కృష్ణుడుండగా, వారందర్నీ కాదని భీముడిని గుర్తించాడంటే, అతని భయమంతా భీమునిపైనే. అది పిరికివాడి లక్షణమే తప్ప నాయకుడి లక్షణం కాదు.

అందుకే సుయోధనుడు గొప్ప నాయకుడు కాలేకపోయాడు.

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

## Abrams, Hutchinson & Associates

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

# జీవ స్వరాలు

- మాలెంపాటి ఇందిరా ప్రియదర్శిని

దూరంగా కొండచరియల్లోనుండి చీల్చుకొని, పిల్లగాలిలో తేలిపోతూ మధురమంజుల మురళీరవం మనసునూరిస్తూ వినిపిస్తోంది. వీనులకింపైన సొంపుతో ఆ ప్రదేశాన్నంతా ఆక్రమిస్తున్న, ఆ మంజులరవానికి అనుగుణంగా ప్రకృతి నర్తిస్తోంది. పవనకుమారునితో సయ్యాటలాడుతూ వచ్చే ఆ మధురనాదానికి సమంగా గరిక కన్నెలు నర్తిస్తుంటే, చెట్ల ఆకులు తాళం వేయసాగాయి---- అది 'బీహోటు' గ్రామం. ఆ గ్రామం పొలిమేర చుట్టూ కొండలు. కొండలనంటి సన్నని బాట.

దూరదూరంగా వినిపిస్తున్న ఆ మురళీరవానికి ముగ్ధుడై ఆదారినే వెడుతున్న 'హరిదాస స్వామి' పల్లకి దిగి ఆ నాదం వినిపిస్తున్న దిక్కుగా నడిచాడు. ఒక పన్నెండేళ్ళ బాలుడు తన్మయుడై పరిసరాలను మరచి ఏదో దివ్యానుభూతిని పొందుతున్నాడు.

"బాబూ! నీ పేరేమిటి?"

"నా పేరు మదన్ పాండే, మా నాన్న మకరంద పాండే"

"నీవు ఏం చదువుకుంటున్నావు?"

"లేదు స్వామీ! మావూళ్ళో చదువు చెప్పే వాళ్ళెవరూ లేరు. నేను ఈ గొర్రెలు కాస్తుంటాను."

"నేను నీకు చదువు చెప్తాను., నావెంట వస్తావా?"

"అంతకంటేనా! మా బాబానడిగి వెంటనే వచ్చేస్తా"

"పద మీనాన్న దగ్గరకు వెడదాము"

మకరందపాండే కమ్మరిపని చేస్తాడు. ఉదయం మొదలు, సాయంత్రం వరకు కొలిమి తిత్తిముందు కూర్చుని పనిచేయటం, తనకూ, కుమారునికి కావలిసిన ఆహారం సమకూర్చుకోవడం- ఇదే అతనికి తెలిసిన జీవితం.....

"ఎంతో సాధన, అనుభవం ఉన్నా పలికింపలేని జీవస్వరాలు మీ అబ్బాయి గొంతులో ఇప్పుడే పలుకుతున్నాయి. ఇతనిని నావెంట పంపు. గొప్ప సంగీత విద్వాంసుణ్ణి చేస్తాను" అన్నారు హరిదాస స్వామి.

"అంతకంటేనా బాబూ! తమ దయ"

ఒక దశాబ్దం గడిచిపోయింది. ఆనాటి పన్నెండేళ్ళ గొర్రెలకాపరి ఈనాడు గొప్ప గాయకుడు. సంగీత, సాహిత్యాలను రెంటినీ కైవసం చేసుకున్న మహాపండితుడు.

"ఇంత కొద్దికాలంలోనే సంగీతశాస్త్రమంతా నేర్చుకున్నావు. ఇంకా నేను నీకు చెప్పవలసింది ఏమీ లేదు. కాని నీవు గురువుని మించిన శిష్యుడివి కావాలి నాయనా! అప్పుడే నాకు తృప్తి. నీకింకా పరిపూర్ణత కలగలేదు. సంగీతంలో పరిపూర్ణత్వం పొందాలంటే జీవితంలో అనుభవం కావాలి.... గానంలో జీవస్వరాలు పలకాలంటే, ఆశ, నిరాశ, అనురాగం-అనుతాపం వీటి అనుభవం కలగాలి. తీరని ఆవేదన, ఆరని అన్వేషణలలో నుండి ప్రవహించే గానం చిరకాలం నిలిచిపోతుంది. నీకు జీవితంలో అనుభవం కలగాలి నాయనా!"

"అంటే నేనేం చేయాలి స్వామీ?"

"నీవు శివపురి వెళ్ళు నాయనా, అక్కడ నా ప్రియమిత్రుడైన ఒక పూజారి ఉన్నాడు. కొంతకాలం నీవు ఆయన శిష్యుడివిగా ఉండు. నీవు నాపేరు చెపితే ఆయన ఎంతో ఆదరిస్తారు. నేనూ జీవితంలో చరమదశకు వచ్చేశాను. నా శిష్యుడివైన నీవు జగద్విఖ్యాతమైన కీర్తిని పొందాలి. అంతకు మించి నా జీవితానికి సార్థకత లేదు."

శివపురిలో మదన్‌పాండే జీవితం మరోమలుపు తిరుగుతుంది. అతనిలోని కళాపిపాస, ఆధ్యాత్మిక ఆవేదన, గీతాలరూపంలో ప్రవహించసాగాయి. అతని హృదయమే గాయనిగా మారి గానం చెయ్యసాగింది-

శివపురి పూజారి కూతురు 'రాగిణి'. సరసతా, సదయతా, సహృదయతా పెరిగి పూచిన కుసుమ వల్లరీ గుచ్ఛం ఆమె. ఆమె పేరుకు తగినట్లు రసధుని అయిన ఆమె హృదయం రాగిణియై వంశీమోహనుని గూర్చి గానం చేసేది-

'పూజారి' తనకున్న సర్వసంగీత జ్ఞానాన్ని బోధ చేశాడు ఇద్దరికీ. కానీ బోధనకతీతమైనది వారి సాధన. నూతన రాగాలాపనలో లయబద్ధమూ, భావభరితమూ అయిన స్వరకల్పనలలో వారు బాహ్యమే మరచి, వేరొక దివ్య ప్రపంచంలో విహరించేవారు. ఆ ప్రపంచంలో వారికి కనిపించేదీ, వినిపించేదీ శ్యామసుందరుని వంశీ గానం మాత్రమే! అలాటి దివ్యానుభూతుని ఆకళించుకో గలిగిన కళాకారుడు ధన్యుడు.

"నాయనా మదన్‌పాండే, నేను చెప్పగలిగిందంతా చెప్పాను. ఇప్పుడు చెప్పబోయే ఈ 'దీపక్ రాగం' చాలా విశిష్టమైనది. దానిని అత్యవసర సమయాలలోనే గానం చెయ్యాలి. ఈరాగంతో జ్వాలలు ఉద్భవిల్లి గాయకునే దగ్ధం చేస్తాయి."

"మరి దానికి ఉపశాంతి లేనేలేదా?"

"ఉంది నాయనా! అది 'మేఘరంజని' రాగం. ఆ రాగంతో మేఘాలు వర్షిస్తాయి. అదే ఆ జ్వాలలకు తశ్శాంతి కలిగిస్తుంది. దానిని రాగిణికి బోధ చేస్తాను. మీరిద్దరూ నాజీవితాశయ పరిపూర్తికి చిహ్నాలు. నాదమే జీవంగా, రాగమే ప్రాణంగా బ్రతకండి".

మదన్‌పాండే తండ్రి అస్వస్థత విషయం విని, పన్నెండు సంవత్సరాల తరువాత మళ్ళీ 'బీహోటు' గ్రామం వెళతాడు.

అక్కడ మకరందపాండే, 'ఇప్పుడు నాకెంతో ఆనందంగా ఉంది నాయనా. నీవు ఒక ప్రయోజకుడివి అయ్యావు. నేను ఇక సంతృప్తిగా

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

## DR. SABITHA B SUNDARESH MDS, DDS

## 652 GROVE AVE

## EDISON NJ 08820

## (732)-549-6082

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES

*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING

* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts

* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

మరణించగలను. ఈ ఆఖరి క్షణాలలో నీకు ఒక రహస్యం చెప్పాలి. నీవు - నాకు ఒక ఫకీరు ప్రసాదించిన వరాలివి. నిన్ను పెంచి పెద్దవాడివయిన తరువాత అతనికి అప్పజెపుతానని వాగ్దానం చేశాను. ఆ ఫకీరు మహమ్మద్ గౌజ్ గ్వాలియర్ వాసి. బహుశా కొద్ది కాలంలోనే అతను యిక్కడికి రావచ్చు. అతను చెప్పిన ప్రకారం నడచుకోవడం నీ ధర్మం నాయనా!"

"నా ఈ మతాన్ని, జీవనవిధానాన్ని వదలి వేయవలసి వచ్చినా వదలవలసిందేనా బాబా".

"అవును నాయనా! అది నీ ధర్మం. ఆ ధర్మాన్ని మించిన మతం మరేమీ లేదు"--

ఫకీర్ మహమ్మద్ గౌజ్ మదన్‌పాండేను తీసుకొని గ్వాలియర్ తిరిగి వెళ్ళాడు. మదన్‌పాండే ఇప్పుడు మహమ్మదీయుడు. అక్బర్ ఆస్థానంలో సంగీత విద్వాంసుడు- నవరత్నాలలో ఒకడుగా భాసిల్లుతున్నాడు- అక్కడే అతను 'తాన్‌సేన్' గా మారాడు.

"గాయక్ శిఖామణి! మీరు సృజించిన రాగరాగిణుల స్వరావళులు చిరకాలం నిలిచి పోతాయి" అని మెచ్చుకునేవారు పాదుషా--

కొంతకాలం తరువాత తాన్‌సేన్‌కు తిరిగి శివపురి వెళ్ళాలనిపించింది. శివపురిలో రాగిణి ఇంకా అలాగే విరహిణియైన రాధగా, శ్యామసుందరుని కోసం గానం చేస్తోంది.

"గోధూళి వేళాయె, గోపాలుడింకనూ రాడాయనే" - ఆమె గొంతులో కోటి కోకిలల మధుర స్వనాలు, కోటివేల తుమ్మెదల మధుర ఝుంకారాలు వినిపిస్తున్నాయి.

"రాగిణీ"---

"సలాం ఆలేకూం గాయక్ శిఖామణీ!"

"వద్దు రాగిణీ, ఆ బిరుదులేమీ వద్దు. మామూలుగా పిలువు. రాగిణీ-నీ పాటలో ఏదో నిరాశ, ధ్వనిస్తోంది. ఏదో పోగుట్టుకున్న బాధ వినిపిస్తోంది. కారణం చెప్పవూ?"

"గాయకుడు వదలి వెళ్ళిన దురదృష్టపు సితారు అపస్వరాలు పలుకుతోందని ఆక్షేపించడం న్యాయమా?"

"అర్థమయింది రాగిణీ, కాని ఇది అపహాస్యం కాదు. తీరని ఆవేదన. నా జీవితంలో ఏం జరిగినా విచిత్రంగానే జరిగాయి రాగిణీ. చిన్నతనంలో గొర్రెలు కాస్తూ తిరిగే రోజులలో గాయకుణ్ణవుతాననీ, మతం కూడా మార్చుకొని, అక్బర్ పాదుషా ఆస్థానంలో చేరతానని కలలోకూడా ఊహించలేదు. నాకు తెలియకుండానే నా జీవితం ఎన్నో మలుపులు తిరిగింది. యిదీ అంతే! ఎన్నడూ ఊహించనిది - యిప్పుడవన్నీ వదలుకొని నీ దగ్గరే ఉండాలని నిశ్చయించుకొన్నాను రాగిణీ, మనిద్దరం స్వరం, రాగంలా కలిసిపోయి బ్రతుకుదాం".

"ఒద్దు గాయక్, అలా చేయకు, నీవు అంటూ ఉండేవాడివి జ్ఞాపకంలేదూ, 'తీరని ఆవేదన - ఆరని అన్వేషణలలో నుండి ప్రవహించే గానం చిరకాలం నిలిచి పోతుందనీ; 'గాయకుని పరివేదనమే సంగీతమనీను,' 'ఆశ-నిరాశ, అనురాగం-అనుతాపం వీటి అనుభవం నీకు కలగాలి' అని మీ గురువుగారు అనేవారని చెప్పేవాడివికదూ;

అలాటి అనుతాపం నీకు కలిగినప్పుడు నీలోనుండి దివ్యసంగీతం వెలువడుతుంది. నీ గానానికి పరిపూర్ణత్వం లభిస్తుంది. - అమూల్యమైన అవియద్ధంగా వాహినిలో తేలించి ఈ లోకానికి అందని అనుభవాన్ని అందిస్తావు. నీకు శాశ్వతమైన కీర్తి - అది నాకు ఆనందదాయకం కాదా గాయక్!"

"అయితే, నువ్విలాగే ఇక్కడే ఉండిపోతావా రాగిణీ?"

"అవును, నాహృదయం మహతిగామారి మ్రోగుతూనే ఉంటుంది. ఏనాటికైనా ఈజీవితానికో ప్రయోజనం ఉంటుందని నాకు తెలుసు గాయక్. ఆ శుభక్షణంకోసం నిరీక్షిస్తూ యిక్కడే ఉంటాను. వెళ్ళిరా గాయక్"

శాహ్‌జాదీ అనారోగ్యం, రాజకుటుంబంలో అందరికీ, అశాంతికరంగా ఉంది. రాజవైద్యులెవ్వరికీ అంతుబట్టడం లేదు.

పాదుషా, "తాన్‌సేన్ , యిది నీవల్ల తప్ప ఎవరివల్లా సాధ్యంకాదు. శాహ్‌జాదీకి ఆరోగ్యాన్ని కలిగించు నీ అమృత గానంతో, నాచిట్టితల్లికి ప్రాణప్రదానం చెయ్యి, నీవు ఏమడిగినా ఇస్తాను" అన్నారు.

"క్షమించండి జహాపనా! దీపక్ రాగాన్ని నేను గానం చేస్తే తీరని నష్టం కలుగుతుంది. ఆ జ్వాలా వాహినిని ఆపడం నాకప్పుడు సాధ్యం కాదు."

"దానికి తశ్శాంతి కలిగించే సాధనం ఎలా అయినా, ఆలోచించండి గాయక్! ఏమైనా సరే శాహ్‌జాదికోసం, మీరా రాగాన్ని ఆలాపించవలసిందే."

తాన్ సేన్ దానికి సంసిద్ధుడైనాడు - దీపక్ రాగంతో నలుదిశలూ ధ్వనించాయి - అఖండమైన జ్వాలావాహిని - ఆజ్వాలలో తాన్‌సేన్ దగ్ధమై పోతున్నాడు. అక్బర్ తశ్శాంతికి సాధనం తెలుసుకొని స్వయంగా శివపురి వెళ్ళాడు. రాగిణి కొడిగట్టుతున్న ప్రమిదలా ఉన్న తన జీవితాన్ని, ఈ ప్రయోజనం కోసమేనా అన్నట్లు నిలిపి ఉంచింది. ఆమె రాకతో, మేఘరంజని రాగధ్వనితో జలదం వర్షించింది. 'తాన్‌సేన్' పునీతుడైనాడు. కాని రాగిణి జీవితంలో చివరిపుట పూర్తయింది.

సంగీత స్మ్రాట్ తాన్‌సేన్ రాగానికి భావాన్ని జత పరచాడు. హిందూస్తానీ సంగీతానికి ఎన్నో సరిక్రొత్త రాగాలను చేర్చాడు. - హిందూస్తానీ సంగీతం ఉన్నంతకాలం తాన్‌సేన్ జీవిస్తాడు.

Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

## DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

| | |
|---|---|
| **Digital Radiography:** | Fast & Safe X-rays With Less Radiation |
| **Preventative Care:** | *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment* |
| **Oral Surgery:** | Surgical & Non-Surgical Extractions |
| **Endodontic Therapy:** | *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy* |
| **Periodontal Therapy:** | Soft Tissue Management with Prodentec Ultrasound Scalers |
| **Prosthetic Dentistry:** | Metal Free Partials, Complete Dentures & Night Guards |
| **Cosmetic Dentistry:** | *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges* |

- **Affordable Quality Dental Care For Entire Family**
- **Special Courtesy For Patients Without Insurance**
- **Gentle Care for Sensitive Patients**
- **Personalized Care for All Ages**
- **Most Insurance Plans Accepted**
- **Senior Citizens Discount**

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

# 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

# International Kuchipudi Dance Convention
## June 20-22 at Flint Center, Cupertino, CA 95014

**Telugu Mitrulandariki Namaskaram! *SiliconAndhra is planning to organize the FIRST ever International Kuchipudi Dance Convention from June 20th to 22nd, 2008 in Cupertino, California, USA.***

The Spirit of Telugu Literature, Culture and Tradition.

*Kuchipudi dance originated in India in a small village. The dance was formalized by a saint called Siddhendra Yogi in the 13th century and from then on it spread around the world.*

*But this is the FIRST time ever a convention is planned in the 1000 year old history of this dance form to bring together five generations of dancers from living legends to current students, who are learning this art form. There is a tremendous positive response from the dancers' community from all over the world. More than 2000 delegates are expected to attend from all over USA and many countries around the world. Several top government officials from US and India would be attending the same. During the convention, we will be having lecture demonstrations, research paper presentations, work shops and of course GRAND performances.*

*Let us spread 'Telugudanam' around the world! Thank you for your support. With best regards, Anand Kuchibhotla*




***Visit http://www.siliconandhra.org/ for details.***

# తెలుగుజ్యోతి ఆహ్వానం

రాబోయే సర్వధారి ఉగాదికి, తెలుగు లలిత కళా సమితి (Telugu Fine Arts Society) తెలుగుజ్యోతి పత్రికావర్గం ఒక విశేష సంచికని మీ ముందరికి తీసుకు రాబోతోంది. ఈ విశేష సంచికలో ప్రచురించడానికి దేశవిదేశాల్లో వున్న తెలుగు భావుకులందరికీ ఈ ఆహ్వానం.

ఈ తెలుగుజ్యోతి ప్రత్యేక సంచికలోని ప్రత్యేకత ఏమిటంటే ఈ పత్రికకి అంతటికీ అంతర్వాహినిలాగ ఒక అద్భుతమైన భావం, ఒక రసము, ఒక theme వుంటుంది. ఆ భావన మనందరి జీవితాల్లోను చాలా ముఖ్యపాత్ర వహించే భావన... ప్రేమ. హృదయమనే కోవెల తలుపులు తెరిచే తాళం ప్రేమ అయితే ఆ కోవెల గర్భ గుడిలో ఏ గొప్ప భావనకి మీరు ప్రాణ ప్రతిష్ఠ చేస్తారో అది మీ వ్యక్తిగతమైన విషయం. ప్రేమంటే మనందరికీ ఎన్నో భావనలు... అమ్మానాన్నలమీద, అన్నయ్యమీద, ఉన్నవూరు మీద, దేశం మీద, భాష మీద, కన్న పిల్లల మీద, పెళ్ళిచేసుకున్న భార్యమీద, పెళ్ళి చేసుకోలేకపోయిన పక్కింటి బాపు బొమ్మమీద .. అబ్బో అసలు మీ హృదయమే ఒక రసరాగానుభూతుల సాగరం, ఒక ప్రేమ రాగమాలికా కీర్తనం, స్పందనా నర్తనం. మీ గుండెలోతుల్లో పొంగుతున్న ఉత్తుంగ రసగంగాతరంగాల అడ్డుకట్టలను తొలగించి కవితా, కథా, వ్యాసాఝురులను నిరాఘాటంగా ప్రవహింప జేసి, గుండెల్లో ఉన్న సరస్వతిని భావాంబర వీధుల్లో విశృతవిహారం చేయించండి.

ఇందులో ప్రచురించడానికి కథలు, కవితలు, వ్యాసాలు, హాస్యచిత్రాలు (కార్టూన్స్), ప్రహసనాలు (జోక్స్), మీ స్వానుభవాలను, జీవితంలోని విశేషమైన ప్రేమ ఘట్టాలను మాకు పంపడానికి ఈ ఆహ్వానం. మీలోఎందరో రచయితలు, భావుకులు, కళాకారులు, కళాభిమానులు వున్నారు. మీలోని కళాకారులని సత్కరించడానికని తెలుగుజ్యోతి రచనా పోటీలు పెట్టి విజేతలకి ఉత్తమ, ద్వితీయ బహుమతులు ఈ క్రింది విధముగా ఇస్తుంది.

| | ప్రథమ | ద్వితీయ | పేజీల పరిమితి |
|---|---|---|---|
| కథలు, వ్యాసములు | \$200 | \$150 | 3 పేజీలు |
| పద్య / వచన కవితలు | \$150 | \$100 | 1 పేజీ |
| హాస్య చిత్రాలు (కార్టూన్స్) | \$100 | \$75 | |
| ప్రహసనాలు (జోక్స్) | \$75 | \$50 | |
| స్వానుభవాల శీర్షిక | \$150 | \$100 | 1 పేజీ |

పైన సూచించిన అన్ని వర్గాల రచనలలోనూ కలిపి 10 ప్రోత్సాహిక బహుమతులు వుంటాయి. ఈ పోటీకి వచ్చిన రచనలలో ప్రచురణార్హమైన వాటిని తెలుగుజ్యోతి సాధారణ పత్రికలలో ప్రచురించే హక్కు మాకు వుంటుంది.

**రచనలు మాకు అందడానికి గడువు: ఫిబ్రవరి 15, 2008.** రచనలు ఈ చిరునామాకు పంపండి:

Murty Bhavaraju, 231 Marcia Way, Bridgewater, NJ, 08807, USA.
bhavaraju@optonline.net 908-252-9434
తదితర వివరాలకు సంప్రదించండి: వేణుగోపాల కృష్ణ ఒరుగంటి, 732-617-1290.

# వచనకవిత్వం -తిలక్

-- డా. వైదేహి శశిధర్

తెలుగు వాళ్ళ ప్రతిభ చాకచక్యం అంతా పద్య కవితా నిర్మాణం లో, పద్యపు నడక లో ప్రస్ఫుటమవుతుంది. ఛందోబద్ధంగా వ్రాయబడిన వృత్తాలు, పద్యాలలో కవి తాలూకు కవితాశక్తికి, భావనాపటిమకి సంబంధం లేకుండానే ఒక గొప్ప సొగసు ఉంది. అంత గొప్ప కవిత్వం కాని కవిత్వం కూడా ఈ పద్యపు నడక లో ఉన్న సహజ సౌందర్యం వల్ల గొప్ప కవిత్వమేమో ననిపిస్తుంది. ఆ మేరకు పద్యం తన మనుగడ కోసం కవి మీద ఆధారపడదు. అంతేకాదు, ఈ నడక వల్ల సహజం గానే పద్యానికి కంఠవశమయ్యే లక్షణం కలుగుతుంది, కవి ప్రతిభ తో నిమిత్తం లేకుండా.

వచనకవిత్వం అలా కాదు. వ్రాయటం చాలా సులభం అనిపిస్తుంది. కానీ ఆకట్టుకుని కంఠవశమయ్యే వచన కవిత్వం వ్రాయటం కష్టం. ఎందుకంటే వచనకవిత్వానికి స్వతహాగా ఓ నిర్దుష్టమైన నిర్మాణం గానీ, నడక కానీ లేదు. పూర్తిగా కవి తాలూకు భావనాశక్తి మీద, శిల్పం మీద, కవితాశక్తిమీద ఆధారపడుతుంది. కంఠవశమయ్యే లక్షణం సహజంగా వచనకవిత్వానికి లేదు. అది కవి యొక్క ప్రతిభ మీద పూర్తిగా ఆధారపడుతుంది. అటువంటి భావనా శక్తి, చక్కటి శిల్పం కలిగి కంఠవశమయ్యే లక్షణం కలిగిన కవిత్వం వ్రాసిన ఆధునిక కవులలో శ్రీ బాలగంగాధర తిలక్ ప్రముఖులు.

శ్రీ తిలక్ వ్రాసిన కవితా సంపుటి "అమృతం కురిసిన రాత్రి". చదివిన ప్రతిసారీ అమృతం కురిసినట్లే ఉంటుంది. ఆయన కవిత్వంలో మనల్ని ప్రధానంగా కర్షించేది ఆయన భావుకత. ఒక కవి తన భావావేశాన్ని కవిత్వీకరించినపుడు తన అనుభూతిని, కవితా భావనల గాఢత్వాన్ని ఇంచుమించు అదే భావనాతీవ్రతతో పాఠకులకు అందించగలగడం కవిత్వ లక్ష్యం. అది ఏ అనుభూతి అయినా కావచ్చు. ఆనందం, ఆహ్లాదం, ఆవేదన, దుఃఖం అది ఏదైనా మన అనుభవం లోకి రావాలి. తిలక్ తన భావావేశాన్ని చాలా సునాయాసంగా మనకి తన కవిత్వం ద్వారా అందింపచేస్తారు. అదృష్టాధ్వగమనం అనే కవితలో రమ్యమైన శైలితో బాటు అందమైన భావుకత మనల్ని కట్టుకుంటుంది.

"ఇప్పటికీ మధుమాసం లో సహకార తరువుల క్రింద
పవ్వళించిన వేళ నా గళాన సౌందర్య మధూళి చిందుతుంది.
ఇప్పటికీ దిగులు నీరు నిండిన కోటి మనస్సరస్తీరాల నా కవిత
కోరికల కోణాకారపు కొత్త చెట్లను నాటుతుంది."

ఈ కవితలో పాటని "సౌందర్య మధూళి" అనడం, కన్నీరుని దిగులు నీరు అనటం చక్కటి భావుకత తో కూడిన ఎక్స్‌టెన్షన్. అంతేకాదు "కోరికల కోణాకారపు కొత్తచెట్లను నాటటం" కేవలం భావుకత మాత్రమే కాకుండా తన కవిత్వపు సౌందర్యాన్ని గూర్చి ఆయనకున్న విశ్వాసాన్ని సూచిస్తుంది. తిలక్ కవిత్వంలో మరో ప్రత్యేకత ఆయన శైలి. తను చెప్పదలుచుకున్న విషయాన్ని ఎంతో అందమైన దృశ్యభావాల ద్వారా, ఇమేజరీలద్వారా, మెటఫర్ల ద్వారా స్ఫురింపచేస్తారు. నా ఉద్దేశంలో కవిత్వంలో నిజమైన సొగసు స్ఫురింపచేయటంలో ఉంది. ప్లెయిన్ స్టేట్‌మెంట్లు కథలలో రాణించినట్లు కవిత్వంలో రాణించవు. "వానలో నీతో" కవితలో,

"అరటి తోట నడుంచుట్టి కాలువ ఏటవాలుగా మలుపు తిరిగింది.
నారికేళ వనాంతాన ప్లాటినం సంకేతంలా మెరపు మెరిసింది
నీ వంటి మీద చిరుగంధం సువాసన నా మనస్సును చుట్టుకుంది
నిర్నిద్ర కాంక్షా రమ్యమై నీపమై నా జీవితం విరిసింది. "

ఈ కవితలో ఆయన ఎంతో సుకుమారంగా ప్రేయసీ ప్రియుల సాన్నిహిత్యాన్ని, ప్రణయ భావాల్ని, అందమైన ప్రకృతి దృశ్యాల ద్వారా స్ఫురింప చేయటం జరిగింది.

తిలక్ కవిగా సర్వ స్వతంత్రుడు. ఏ ఇజానికి, వాదానికి, ఏదో ఒక నిర్దుష్టమైన భావానికో ఆయన తనను తాను బంధించుకొనలేదు. స్వేచ్ఛగా కవిత్వం వ్రాసిన ఆధునికుడు. ఎప్పుడైతే కవి తనను తాను ఓ ఇజానికీ, వాదానికీ బంధించుకుంటాడో అప్పుడు ఆ కవికి భావనా స్వాతంత్ర్యం తగ్గుతుంది. భావనా స్వాతంత్ర్యం తగ్గితే ఆ కవి తన కవిత్వానికి సంపూర్ణ న్యాయం చేకూర్చలేడు.. కవిత్వం కంటే కవితావస్తువుకి కవి ప్రాధాన్యం ఇవ్వటం జరిగితే, అప్పుడు తనకు తాను నిర్దేశించు కున్న పరిధులకి లోనై తన కవిత్వాన్ని, కవితాసౌందర్యాన్ని, భావనాశక్తిని, కవిత్వపు విస్తృతిని నియంత్రించుకొనడం జరుగుతుందని నా అభిప్రాయం.

అసలు కవిత్వం ఏమిటి అని నన్ను నేను ప్రశ్నించుకున్నపుడు, కవిత్వం కూడా బహుముఖాలైన సౌందర్యాన్ని స్వంతం చేసుకున్న జీవితం లాంటిదేమో అని అనిపిస్తుంది. ఏదో ఒక కోణం లోంచి మాత్రమే దర్శిస్తే జీవితానికి కానీ, కవిత్వానికి కానీ పరిపూర్ణత లేదు. ఒకరకం గా చూస్తే జీవితంలో లేనిదేదీ కవిత్వంలో లేదు. కవిత్వంలో

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

## FINANCIAL STRATEGIES FOR THE NEW MILLENIUM

## BUSINESS * EXECUTIVE PROFESSIONAL * PERSONAL



826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

◆ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:

Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center ▪ JFK Medical Center
Somerset Medical Center ▪ Muhlenberg Regional Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(732) 205-0020

ఉన్నదంతా మనం జీవితంలో దర్శించగలం. తిలక్ సర్వస్వతంత్రతత ఈయన కవితా వస్తువులలో మనకు కనబడుతుంది. ఎన్నో వైవిధ్యమైన కవితలు వ్రాశారు .. "వసుధైకగీతం" కవిత లో ఒక గొప్ప అంతర్జాతీయ భావనని, వసుధైక కుటుంబాన్ని ఆవిష్కరిస్తారు.

"అట్లాంటిక్ కల్లోల తరంగాల మేను వాల్చింది నేను
పసిఫిక్ లోతులలో రత్నాల్ని వెదకి తీసింది నేను..."
"మధ్యధరా సముద్ర తీర ఖర్జూర తరుచ్ఛాయ మధ్యాహ్న వేళ
నీ స్నిగ్ధ కపోల తల్పాన ముద్దిడిన ప్రియ సఖుణ్ణి నేను .."

ఈ వాక్యాలు చదివినప్పుడల్లా నిర్మలమైన నీలిరంగు సముద్ర తీరాన, వెండి రేకులా మెరిసే మధ్యాహ్నపుటెండలో పచ్చటి కలల గొడుగులు విచ్చుకున్న ఓ సుందరదృశ్యం కనిపించటంలేదూ!!

తిలక్ సర్వస్వతంత్రుడే కాదు గొప్ప మానవతావాది కూడా. సమాజం లోని ఆర్థిక అసమానతలు, వర్గబేధాలు, దారిద్ర్యం, దైన్యం - ఆయన్ని ఎంతో చలింపచేశాయి.

ఆర్తగీతం కవితలో ఆయన "నీరంధ్రవర్షాన వంతెన క్రింద నిండు చూలాలు ప్రసవించి మూర్ఛిల్లిన దృశ్యం" "తల్లి లేక, తండ్రి లేక, తిండి లేక ముంజేతుల కన్నులు తుడుచుకుంటూ మూడేళ్ళ పసిబాలుడు మురికి కాల్వ ప్రక్కన నిద్రించిన దృశ్యం" వంటి ఎన్నో కరుణామయ దృశ్యాలను హృదయాన్ని ముక్కలు ముక్కలుగా కోసి విసిరేసినట్లు చిత్రీకరిస్తారు.

"ఈ రోజు నేను చూసినదేమి?
విధి ఇన్ని కత్తులను దూసినదేమి?
జాగృతి హేతు వాదరల రుధిరమేమి?"
"ఇది ఏ నాగరికతకు ఫల శృతి ?
ఏ విజ్ఞాన ప్రకర్ష కు ప్రకృతి?
ఏ బుద్ధదేవుని జన్మభూమికి గర్వ స్మృతి?" అంటూ ఆవేదనగా ప్రశ్నిస్తారు. అంతేకాదు,

"ఒక్క ప్రేగు కలి కనలినంతవరకు,
ఒక్క శుష్కస్తన్య సన్నిధిని
క్షుధార్తి నేడ్చు పసిపాప ఉన్నంతవరకు
నాకు సిగ్గుకలగదింక నేస్తం "

అని కన్నీరు మున్నీరుగా ద్రవించి మనల్ని ద్రవింప చేస్తారు. తోటివాడి కష్టాన్ని చూసి చలించి ఆర్ద్రమైన హృదయం లోంచి మాత్రమే ఇటువంటి కవిత్వం పుడుతుంది. ఇదే నిజమైన సామాజిక

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

46-32 Kissena Blvd. 2nd Floor, Flushing, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES


స్పృహ. ఇటువంటి ఆర్ద్రమయ్యే లక్షణమే సామాజిక స్పృహకి మూలం. కవిత్వం లో సామాజికస్పృహ ఉండవచ్చు, ఉండాలి కూడా. అయితే "కవిత్వం"లేని సామాజికస్పృహ కవితలలో మనల్ని కట్టుకోదు. ప్రతికవితలో సామాజిక స్పృహ ఉండనక్కర లేదు. ఉదాహరణకు ఏ ఇంద్రధనుస్సు మీద వ్రాసిన కవితలోనో సామాజిక స్పృహ లేదని వాపోవటం హాస్యాస్పదం. ఔచితి, భావుకత, కవిత్వీకరణ ఉందో లేదో చూస్తే చాలు. అయితే సమాజం గూర్చి కవిత్వం వ్రాసినపుడు నిజమైన ఆర్ద్రతతో, కరుణతో కవిత్వం వ్రాయటం, మన హృదయాలని ద్రవీభూతమయ్యేట్లు కవిత్వం వ్రాయటం ప్రధానం కానీ "సామాజిక స్పృహ" అని కేవలం బానర్ కట్టి ఫాషన్ కోసం వ్రాయటం నిజమైన సామాజికస్పృహ అనిపించుకోదని నా ఉద్దేశ్యం.

గొప్పకవిత్వపు లక్షణం ఏంటి? నా అభిప్రాయంలో ఒక కవిత చదివాక పుస్తకం మూసేసి లైటార్పి నిద్ర పోగలిగితే అది గొప్ప పుస్తకం కాదు. ఆ కవిత మనల్ని ఉత్తేజితుల్ని చెయ్యాలి. ఆ అనుభూతి మనకు పదే పదే స్ఫురణకు రావాలి. అంతకు ముందు అనుభవం కాని ఏదో కలవరంతో అటూ ఇటూ పచార్లు చేయించాలి. మనల్ని కదిలించాలి. మనలో మనకు తెలియని ఎన్నో కాంతి పుంజాల్ని దర్శింపచేయాలి ... మనల్ని వెంటాడాలి. తిలక్ కవితలు మనల్ని అలా వెంటాడుతాయి.

"నేనొక రావిచెట్టు నీడలో కొమ్మ మీద ఆహారం దొరకని కృకలాసం కంగారు చూపు లో

ఊరవతల సందులలో దుమ్ముకొట్టుకు పోయిన పిల్లల కళ్ళలో - ఆరిపోతున్న వెలుగులో

కాలవ వడ్డున వంకర తిరిగిన తుమ్మచెట్టు కొమ్మలోంచి కాలి మసైపోతున్న పశ్చిమ దిశాగగనం లో ..."

ఆరిపోతున్న వెలుగు పసికందుల కొడిగట్టుతున్న బాల్యాన్ని ఆర్తిగా సూచిస్తే, నిరాశావాదపు నేపధ్యంలో చీకటికి, అంతానికి, మరణానికి చిహ్నామైన సూర్యాస్తమయాన్ని "కాలిమసై పోతున్న పశ్చిమదిశా గగనం" అనటం ఆయన భావనా శక్తినే కాక చిత్రణా ఔచిత్యాన్ని సూచిస్తుంది.

నా చిన్నప్పుడు మా నాయనమ్మగారి తో ఆరుబయట వెన్నెలలో విన్న కథలలో ఒక కథ బంగారం తయారు చేసే బైరాగి కథ, కొన్ని రాగిముక్కల మీద ఏదో మూలిక వేస్తే అది తళతళ మెరిసే బంగారమయ్యిందన్న కథ. కవి కూడా అలాంటి వాడే అనిపిస్తుంది .. నిజమైన కవిత మన హృదయాల్ని అలా తళాతళ మెరిపించాలి. తిలక్

## నిద్ర పోతున్న సత్యాలు

చేదైన జీవితాల్లో
నిద్ర పోతున్న సత్యాలు

చెక్కని పాలరాయి లో
మైకలాంజిలో శిల్పాలు

క్రొత్త కాన్వాసు లో
పికాసో చిత్రాలు

ఎదురు చూస్తున్నాయి
ఎప్పుడు బయటకు
వద్దామా అని.

## నా మూగతనం

నే మాట్లాడక పోవటం
నా మూగతనం
మంచితనంగా కనిపిస్తుంది
అందరికి.

నిజానికి
నా గుండె ఎవరో
వేసిన సమ్మెట దెబ్బకు
మూర్ఛ పోయిందని
ఎవరికి తెలుసు?

## నా నవ్వులు

అందరికి వినిపించే
నా నవ్వులు
తాటిమట్ట రంపపు
వాడైన పండ్లతో
గొంతులోని స్వరపేటికను
గిట్టని వారు
బలంగా కోస్తుంటే
వస్తున్న ధ్వనులని
నాకే తెలుసు

**ఎస్.వి.రామారావు**


**This Page is Sponsored by**
**IMMEDIATE**
**CARE PSYCHIATRIC CENTER**

**What is ICPC?**

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

**Feel the difference!**

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

**SERVICES**

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA
Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054

మాటల్లో చెప్పాలంటే

"కవిత్వం ఒక ఆల్కెమీ  దాని రహస్యం కవికే తెలుసు"

"కవిత్వం అంతరాంతర జ్యోతిస్సీమల్ని బహిర్గతం చేయాలి

విస్తరించాలి చైతన్య పరిధి అగ్ని చల్లినా అమృతం కురిసినా అందం ఆనందం దాని పరమావధి"

ఈ కవితలో తిలక్ గొప్ప కవిత్వాన్ని వ్రాయటమే కాకుండా గొప్ప కవిత్వ లక్షణాన్ని నిర్వచించారు కూడా.

తిలక్ వ్రాసిన "నువ్వు లేవు నీ పాట ఉంది" కవితకి ఓ విశిష్టత ఉంది. ఉత్తమమైన కవిత్వం, ఉప్పెన లాంటి భావావేశం, సుకుమారమైన భాష, జలపాతం లాంటి శైలి కలిగిన ఈ కవిత, రెండున్నర పేజీల ఈ కవిత, కేవలం రెండు మూడు వాక్యాలు మాత్రమే. చక్కటి ధారతో, ఒక చెయ్యి తిరిగిన కళాకారుడు  గతించిన ప్రియబాంధవి తీయని స్మృతుల తాలూకు తాదాత్మ్యం తో ఏకబిగిన ఊదిన వేణువు పాటలా హృద్యంగా సాగుతుంది.

"ఇజాలు, వాదాలు, యుద్ధాలు ఇంకా ఇటువంటి చెత్త చెదారం మనస్సులలో పేరుకోక ముందు

పండిన మొగలి పొత్తి వంటి పరిమళం గల ప్రారంభ యవ్వనపు - ఆరోగ్యపు వాకిళ్ళముందు  విరిసిన

నందివర్ధనం పువ్వులమధ్య నువ్వు నేను కూర్చుని అలాగ ఒకరినొకరు చూసుకుంటూ

భూమికీ ఆకాశానికీ మధ్య పడిన చిరుచీకటి పలకమీద రేడియం అక్షరాన్ని వ్రాసుకుంటూ.."

నిలబడే కవిత్వం కర్కశమైన కాలాన్ని కూడా తట్టుకుని మనగలుగుతుంది. ఏ కవిత్వం నిలబడుతుంది అన్నది కాలమే నిర్ణయిస్తుంది. కవిత్వం లో వాడే భాష ఎలాఉండాలి అన్న విషయంలో నా అభిప్రాయం: ఏ పదం వాడితే పదును పెరుగుతుందో, ఏ పదం వల్ల ఔచిత్యం పెరుగుతుందో, ఏ పదంతో మనభావం  పాఠకులకి సూటిగా అందుతుందో ఆ పదం ఆ  భాష వాడాలి. ఒక్కోసారి అది గ్రాంధికం అవవచ్చు, వ్యావహారికం అవవచ్చు, మాండలీకం అవవచ్చు లేదా అరుదుగా ఓ ఇంగ్లీషు పదం అవవచ్చు. చక్కటి కవిత్వాన్ని అందిస్తే చాలు.

పాఠకులకి కవిత్వాన్ని ఆస్వాదించి ఆనందించటంతో పాటు, కవిత్వాన్ని విశ్లేషించి, నిర్మాణాత్మకమైన విమర్శ చేసి నాణ్యత నిర్ణయించాల్సిన బాధ్యత కూడా ఉంది. ఒక గొప్ప కవి వ్రాసిన ప్రతి కవితా గొప్ప కవిత అవవలసిన అవసరం లేదు. సాధ్యం కాదు కూడా. గొప్ప కవి అయినంత మాత్రాన ఆ  కవి వ్రాసిన ప్రతి కవితని గొప్ప కవితగా మనం అంగీకరించవలసిన అవసరం లేదు. నిజమైన కవిత్వాన్ని మాత్రమే మనం  గొప్ప కవిత్వంగా పరిగణించాలి. ప్రతి కవిని ప్రోత్సహించాల్సిన అవసరం  ఉంది. అయితే ఉత్తమ కవిత్వం కానిదాన్ని ఉత్తమకవిత్వంగా పరిగణించటం అసత్యదోషం, కవితాసరస్వతిని అవమానించటమే కాకుండా కవి నిజమైన ఎదుగుదలని నిరోధిస్తుంది కూడా.

తిలక్ తన కవిత్వం గురించి "నా కవిత్వం" కవిత లో ఇలా అంటారు,

"నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయాపారావతాలు

నాఅక్షరాలు ప్రజాశక్తుల వహించే విజయ ఐరావతాలు

నా అక్షరాలు వెన్నెలలోడుకునే అందమైన ఆడపిల్లలు"

ఈ వాక్యాలు తన కవిత్వం గురించి వ్రాసినవే అయినా అవి ఉత్తమ కవిత్వ లక్షణాలను కూడా చెప్పకనే చెపుతాయి. కవిత్వానికి ఆర్ద్రత ఔచితి కల కవితావస్తువు, అందమైన శైలి ఎంత ప్రధానమో ఈ మూడు వాక్యాలలో చెప్పటం జరిగింది. తిలక్ భావుకుడు. ఆధునికుడు.. కవిత్వపు రహస్యం తెలిసినవాడు.  నిజమైన కవి. ఆయనని అంత చిన్నవయసులోనే పోగొట్టుకోవటం ఆంధ్రదేశపు దురదృష్టం.


**This page is sponsored by**

**COSMIC Stone & Tile Outlet**

Warehouse Outlet – Factory Direct to You
Open Saturday 10 AM – 2 PM
475 Jersey Ave
New Brunswick, NJ 08901
Phone: 732-828-0100
Fax: 732-828-6162
E-mail: sales@stoneandtileoutlet.com
www.stoneandtileoutlet.com
Your one-stop shop for all of your floor & wall needs at warehouse outlet prices.
Granite – Marble – Porcelain – Slate – Ceramic – Onyx – Travertine – Tumbled Stones – Jerusalem Gold
Large inventory of slabs and tiles - 50,000 sq. ft. warehouse - 2000 sq. ft. showroom – hundreds of colors and styles

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

**RAJEEV K. UPADYA, DMD**

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***

**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital, JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

***Capsule (Camera-Pill) Endoscopy***
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
***Breath Tests for Ulcer Bacteria (H.Pylori)***
***Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy***

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**
**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**



**HINDU AMERICAN TEMPLE AND CULTURAL CENTER**

**SRI Guruvaayoorappan Temple**

**(Sri Krishnaji Mandir)**

**31 Wooley Town Road, Morganville, NJ 07751**

**Tel: (732) 972-5552 Fax: (732)972-5553**



---

# తెలుగు పాఠశాల

ప్రతి ఆదివారం ఉదయం 10:00 నుండి 11:00 వరకు

Morganville శ్రీ కృష్ణ గుడి ప్రాంగణంలో, మన మాతృభాష

నేర్చుకోవాలన్న ఉత్సాహమున్న పిల్లలకూ,పెద్దలకూ

ఉచితంగా తెలుగు విద్యాబోధన.

కొత్త సంవత్సరంలో కొత్త తరగతి ప్రారంభం జరుగనున్నది.

జనవరి 31,2008 వరకు మాత్రమే విద్యార్ధులకు ప్రవేశం కలదు.

వివరాలకు వెంటనే ఉపాధ్యాయులను సంప్రదించండి.

*ఉపాధ్యాయులు*:

ఓరుగంటి వేణుగోపాల కృష్ణ

oruganti@yahoo.com, 732-617-1290

శ్రీమతి. ప్రభ పురాణం

prabhapuranam@yahoo.com,732-332-0083

శ్రీ రఘురాం గోటూరి

srgotur@yahoo.com, 732-970-1442

# అన్నీ ప్రశ్నలే!

-- రాధిక నోరి

కారులోంచి లేచాడు విహారి. బయటకు వస్తే ఒక్కసారి చల్లగాలి శరీరాన్ని తాకింది. 'అబ్బ! ఎంత బాగుంది చల్లగాలి!' అనుకున్నాడు. ఒక్కసారి వెనక్కు తిరిగి చూస్తే పెద్ద వేప చెట్టు కనిపించింది. దట్టంగా, పెద్దగా ఆకాశాన్నంటేంత ఎత్తుగా వుంది. 'చెట్టుని పరిశీలించటం తర్వాత. ముందు త్వరగా hospital కి వెళ్ళాలి. జానకి ఎలా వుందో! తన రక్తం పంచుకుని పుట్టిన బిడ్డ ఎలా వుందో!' అనుకుంటూ చకచకా అడుగులు ముందుకు వేసాడు. పెద్ద వాన పడి నేలంతా బాగా తడిసి వుంది. భార్యాబిడ్డలని చూడాలని మనసు పురకలు వేస్తోంది. గాలిలో తేలిపోతూ అతను hospital చేరేసరికి జానకి నిద్ర పోతోంది. గదిలో ఎవరూ లేరు. విహారి కనులు తన బిడ్డని చూడాలని నలువైపులా వెదికాయి. నర్సరీలో వుందేమో అనుకుంటూ అటువైపు వెళ్తే అక్కడ చాలామంది నర్సులు కనిపించారు. పిల్లలు కూడా చాలామంది వున్నారు. అందరూ నిద్ర పోతున్నారు. వారందరిలో నా కూతురెవరు అనుకుంటూ నలుపక్కలా కలయచూస్తే ఒకపక్క అత్తగారు కనిపించారు. పక్కనే ఉయ్యాల్లో ఒక చిన్న పాప నిద్రపోతోంది. పోలికలను బట్టి తన బిడ్డ అని తేలికగానే గుర్తించాడు. ఒక్కసారి ఎంతో గర్వంగా, సంతోషంగా అనిపించింది. అలికిడైతే లేస్తుందేమో అనుకుంటూ మెల్లిగా బయటకు వచ్చి ముందుకు నడుస్తూంటే emergency room కనిపించింది. లోపల ఒక bed చుట్టూ చాలామంది నర్సులు, డాక్టర్లు మూగి వున్నారు. 24 గంటలు గడిస్తే తప్ప చెప్పలేం అంటున్నారు డాక్టర్లు. అరె, సుధ అమ్మ, నాన్న లాగా వున్నారే అనుకున్నాడు విహారి అక్కడే పక్కన నుంచుని వున్న పెద్దవాళ్ళని చూసి. సుధ తల్లి అనుకుంటా, "అంత ఇష్టం లేనివాడు అసలు పెళ్ళెందుకు చేసుకోవాలి? ఇప్పుడు నా బిడ్డ ప్రాణం మీదికి తెచ్చుకుంది. అయినా అబ్బాయి గురించి మీరు సరిగ్గా వాకబు చేయకుండా తొందరపడ్డారు. ఇప్పుడు చూడండి, ఎంత ప్రమాదం వచ్చిందో" అంటోంది పక్కనున్నాయనతో. "వూరుకోవే, ఇలా అవుతుందనుకున్నామా? అబ్బాయి మంచివాడు, బుద్ధిమంతుడు అన్నారు, ఇంకెవరితోనో ప్రేమాయణాలు వున్నాయని ఎవరూ చెప్పలేదు" అంటున్నాడు ఆయన.

వింటున్న విహారికి అంతా అర్థం అయిపోయింది. నిరంజన్ వేరే ఎవరో అమ్మాయిని ప్రేమించి ఏదో కారణం వలన సుధని చేసుకున్నాడు. కానీ పెళ్ళయిన తర్వాత కూడా ఆ అమ్మాయిని మర్చిపోలేక సుధని దగ్గరకు రానీయలేదు. అది భరించలేక సుధ ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. ఇలాంటి పిరికివాళ్ళు అసలు ప్రేమలు, దోమలు అంటూ ఎందుకు మొదలెడతారు? ముందు నిరంజన్ ని కలుసుకుని నాలుగు చివాట్లు వేయాలి. Hospital లో జానకిని పిల్లని చూడటానికి అత్తగారు వున్నారు, డాక్టర్లు, నర్సులు వున్నారు. మళ్ళీ నిరంజన్ తనకి దొరుకుతాడో, లేదో' అనుకుంటూ విహారి hospital బయటకు వచ్చి గబగబా నిరంజన్ ఇంటివైపు దారి తీసాడు. అతను వాళ్ళింటికి వెళ్ళేసరికి లోపలి నుండి ఏవో మాటలు వినిపిస్తున్నాయి. "మరీ అంత నిర్దయగా మాట్లాడకు సుశీలా! నిన్ను మర్చిపోలేక ప్రతి నిముషం నేను ఎంత నరకం అనుభవిస్తున్నానో ఆ దేవుడికి తెలుసు. కట్టుకున్న భార్య ప్రాణాల మీదికి తెచ్చుకుని hospital లో వుంటే కూడా నువ్వు కబురు పంపావని, నీతో మాట్లాడటానికి ఇంట్లోనే వుండిపోయాను. తీరా ఇప్పుడు నువ్వు చెప్పే మాటలు ఇవా? ఇది చెప్పటానికా నువ్వు నాతో మాట్లాడాలన్నావు?" బాధగా అంటున్నాడు నిరంజన్. "నేనేమీ తప్పు అనలేదు నిరంజన్! నువ్వే తప్పుగా లోచిస్తున్నావు. కారణం ఏదైనా నువ్వు వేరే అమ్మాయి మెళ్ళో తాళి కట్టావు. ఇప్పుడు నీ మనసులో నీ భార్య తప్ప ఇంక వేరెవరూ వుండకూడదు. చివరకు నేనుకూడా! నీ పెళ్ళయిన మరుక్షణం నుండే నేను నీకు పరాయిదాన్నయిపోయాను. నువ్వు కూడా నాకంతే! పెళ్ళయిన వాడిని ప్రేమిస్తూ జీవితం వ్యర్థం చేసుకునేంత అవివేకం నాలో లేదు. కొన్ని రోజులు మనసు రాయి చేసుకుంటే తర్వాత అంతా అదే అలవాటయి సర్దుకుంటుంది. ఈ కొత్త జీవితానికి ఇద్దరం మెల్లిగా అలవాటు పడతాం. మెల్లమెల్లగా ఎవరి జీవితంలో వారు నిమగ్నమైతే అప్పుడు జరిగిపోయిన ఈ విషయాలేవీ అసలు గుర్తు కూడా రావు. ఒకవేళ వచ్చినా చదివిన పేజీ తిప్పేసి తదుపరి పేజీ చదవటానికి రెడీ అయినట్లు ముందుకి వెళిపోతామే తప్ప భవిష్యత్తులోకి నడక ఆపేసి గతంలోకి వెనక్కి నడవటం మొదలుపెట్టం. అందుకే మానాన్న నాకు సంబంధాలు చూస్తానంటే నేనేమీ ఆపబోవటంలేదు. ఈ విషయాలన్నీ నేను ముఖాముఖీ చెప్తేనన్నా నీ మూర్ఖత్వాన్ని ఆపి కాస్త సరైన మార్గంలోకి వస్తావేమోనన్న ఆశతో నీతో మాట్లాడతానని కబురు పంపాను. నా మాట విని ఇప్పుడికైనా reality గ్రహించి, నీ మనసుని సరైన మార్గంలోకి తిప్పుకో. ఎండమావుల వెనక పరుగులు ఇంక ఇంతటితోనైనా ఆపేయి. నా గురించి లోచించి కాలాన్ని వ్యర్థం చేయటం ఆపి, నిన్నే నమ్ముకున్న ఇల్లాలిని ప్రేమించడం నేర్చుకో. అసలు నా మనసులో, నా జీవితంలో నీకు ఎటువంటి స్థానమూ లేదు. ఇది నిజం" స్పష్టంగా, నెమ్మదిగా అంటోంది సుశీల.

వింటూన్న విహారికి సుశీలమీద గౌరవం ఒక్కసారిగా వేయింతలుగా పెరిగింది. 'సుశీల ఎంత చక్కగా చెప్పింది! ఈ నిరంజన్‌కి ఏం పోయేకాలం వచ్చింది, ఇలా ఆలోచిస్తున్నాడు? పెళ్ళయిన తర్వాత కూడా పరాయి ఆడపిల్ల మీద మనసు పెట్టుకుని ఇటు కట్టుకున్నవారికీ, అటు ప్రేమించినవారికీ కూడా ద్రోహం చేద్దామనుకుంటున్నాడా? ఇలాంటివాడు అసలు సుశీలను కాకుండా సుధను పెళ్ళెందుకు చేసుకోవాలి?' అనుకుంటూ విహారి నిరంజన్ మీద విసుక్కున్నాడు. ఇంతలో వాళ్ళింటికి ఎవరో రావటం చూడటంతో తను నిరంజన్ తో మాట్లాడే ఉద్దేశాన్ని మార్చుకుని బయటకు వచ్చాడు. అక్కడ ఇంక వుండాలనిపించలేదు.

అలా నడుస్తూ రెండు వీధుల అవతల డాబా ఇంటి దగ్గరికి

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

*************************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

*************************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

వచ్చాడు. బయట చిన్న పిల్లలిద్దరు ఆడుకుంటూ కనిపించారు. 'ప్రసాదు, వైదేహి పిల్లలు కదూ! ఎంత ముద్దుగా వున్నారో!' అనుకుంటూ అప్రయత్నంగా గేటు లోపలికి నడిచాడు. లోపలినుండి ఏదో వాదులాట వినిపిస్తోంది. విహారి చెవులు రిక్కించి అదేమిటో వినటానికి చాలా ప్రయత్నించాడు. "మీకేమన్నా మతి పోతోందా? ఎన్ని సార్లు చెప్పినా బుర్రలోకి ఎక్కించుకోరెందుకు? బిజినెసు, బిజినెసు అంటూ ఇప్పటికి చేతులు కాల్చుకుని తగలేసిన డబ్బు చాలు. ఇంకా ఇప్పుడు సినిమాలంటూ మొదలెడుతున్నారేమిటి? సినిమాలు తీయటానికి అవసరమైన పరిజ్ఞానం మీకెక్కడుంది? అదీగాక దానికి అవసరమైన హంగులు, ఆర్భాటం మీదగ్గరేమన్నా వున్నాయా? ఇప్పటికి తగలెట్టిన డబ్బు చాలు. కనీసం మన పిల్లల ముఖం చూసైనా......" వైదేహి తన మాట పూర్తి చేసేలోపే ప్రసాదు గట్టిగా కసురుకున్నాడు. "ఇంక ఆపు నీ గోల. ఏ పని చేద్దామన్నా వెనక నుండి ఇలా అనుమానాలతో నసుగుతూ వుంటే ఇంక పని ముందుకెలా వెళ్తుంది? ఏదో విధంగా నాలుగు రాళ్ళు సంపాదిద్దామని నేను ప్రయత్నిస్తూ వుంటే ముందరి కాళ్ళకి బంధం లాగా అస్తమానూ నీ నసతో నన్ను విసిగించేస్తున్నావు. సినిమాలు తీయాలంటే అన్ని విషయాలూ నాకే తెలిసి వుండక్కరలేదు. నాతో పాటు వున్నవారికి తెలిసినా చాలు" గట్టిగా అరుస్తూ అన్నాడు ప్రసాదు. "ఎవరు మీతో పాటు వున్నవాళ్ళు? ఎవరికి సినిమాల గురించి అంత బాగా తెలుసు? సినిమాలు చూడటం వేరు, తీయటం వేరు. మనలాంటి అతి సామాన్యులకి సాధ్యమైన పని కాదు సినిమాలు తీయటమన్నది. అదొక తపస్సు లాంటిది. నామాట వినండి. దానికి కావలిసిన పరిజ్ఞానం, హంగులు మీదగ్గరేవీ లేవు. ఇలాగే దురాశకి పోయి ఇదివరకు భంగపడిన అనుభవాలు గుర్తు తెచ్చుకోండి...." వైదేహి ఇంకా ఏదో అంటోంది, మళ్ళీ ఈసారి కూడా ఆమె మాట పూర్తి చేయనీయలేదు ప్రసాదు. "నిన్ను నోరు మూసుకొమ్మని చెప్పానా? ఈ విషయంలో ఇంక అనవసరంగా జోక్యం కలిగించుకోకు" గట్టిగా గదమాయించాడు ప్రసాదు. ఈ అరుపులకి బయట ఆడుకుంటున్న పిల్లలు ఏమిటో అనుకుంటూ లోపలికి వెళ్ళారు. వైదేహి వాళ్ళను దగ్గరికి తీసుకుని "మంచి చెపితే అలాగే విసుగ్గా వుంటుంది. సరైన సలహాలు ఇవ్వకుండా ఇచ్చకాల మాటలతో మిమ్మల్ని బుట్టలో వేసేవాళ్ళు నిజమైన స్నేహితులు కారని మెల్లిగా మీరే గ్రహిస్తారు. కానీ అప్పటికి చాలా ఆలస్యమైపోతుందేమోనని నా బెంగ" అంటూ మెల్లిగా గొణుక్కుంటోంది.

"ఛీ, ఈ ఇంట్లో ఎప్పుడూ ఇంతే! మనశ్శాంతి లేదు "అంటూ విసురుగా ప్రసాదు రివ్వున బయటకు వెళ్ళిపోయాడు. పక్కనే చాటుగా నిలబడి వీళ్ళ మాటలు వింటున్న విహారి ఒక్కసారి భారంగా నిట్టూర్చాడు. 'ఈ ప్రసాదుకి ఇదేం మాయరోగం? డబ్బు సంపాదించటానికి ఇదా మార్గం? సినిమాలు తీయటంలో ఎన్ని సాధకబాధకాలున్నాయి? అవన్నీ తనకి ఏం తెలుసని అనుకుంటున్నాడు? అసలు సినిమాలు తీయటానికి కావలిసిన వేలకు వేల పెట్టుబడి మాటేమిటి? అంత డబ్బు ఆఖరికి అప్పుగానన్నా ఇవ్వటానికి ఎవరు సిద్ధంగా వున్నారు? నిండా మునిగిపోతాడు ఈ మానవుడు. ఇప్పుడేమీ తెలియటం లేదు. పెళ్ళాం మాటలు చెవుల్లోకి ఎక్కటం లేదు. పూర్తిగా మునిగిపోయిన తర్వాత కానీ లోతేమిటో తెలిసిరాదు ఈ ఇడియట్ కి' అనుకుంటూ విహారి ఒక్కసారి లోపలికి తొంగిచూసాడు. వైదేహి పిల్లలిద్దరికీ అన్నం పెడుతోంది. మనసు భారం కాగా మౌనంగా బయటకు నడిచాడు విహారి. ఈ ప్రసాదు గురించి రకరకాలుగా విన్నాడు అతను. రకరకాల బిజినెసులంటూ అనేకసార్లు భార్య నగలు కూడా తీసి వాడుకున్నాడని, ఏ పని మొదలెట్టినా అతనికెప్పుడూ కలిసిరాలేదని అందరూ అనుకుంటారు.

ఇలా వీళ్ళ గురించి లోచిస్తూ వీధిలో నడుస్తూ వుంటే నాలుగిళ్ళ అవతల ఇంటి ముందు మొక్కలకి నీళ్ళు పోస్తూ శివరాం గారు కనిపించారు. "ఇంకా ఎంతసేపు పోస్తారు మొక్కలకి నీళ్ళు? అస్తమానూ మొక్కల సేవేనా? నా మాట ఏమన్నా వినిపించుకోవటం వుందా?" అంటూ సుమతిగారు లోపలినుండి బయటకు వచ్చారు. "ఏం వినాలంటావు? అబ్బాయి దగ్గరనుండి ఏ కబురూ రాకపోతే దానికి నేనేం చేయను? నీలాగా నేను పది సార్లు బయటకు అనుకోను. దాని వలన ఏం లాభం?" అన్నారు ఆయన. "అసలు నేను మొదటి నుంచీ వద్దని మొత్తుకుంటూనే వున్నాను. నా మాట మీ తండ్రీకొడుకులిద్దరూ వినిపించుకున్నారు కాదు. వాడిని ఇరాక్ కి పంపించారు. పదిరోజులైంది వాడి కబురు తెలిసి. నాకు మనశ్శాంతి లేకుండా అయిపోయింది. డబ్బు ముఖ్యమా, పిల్లాడి క్షేమం ముఖ్యమా" సాధింపుగా అన్నారు ఆవిడ. "నాకామాత్రం తెలియదుటే? బోలెడంత డబ్బు ఇస్తారు. మన అప్పులన్నీ తీరిపోతాయి. ఏడాదిలోపు తిరిగి వచ్చేస్తాను అని వాడు ఎంత గొడవ చేసాడో మర్చిపోయావా? నేనేదో వెళ్ళమని ప్రోత్సహించినట్లు నన్నంటావేమిటి? అసలు ఆ Engineering company లో వాడు చేరుతున్నట్లే తెలియదు నాకు" భార్యకు నచ్చచెపుతూ అన్నారు ఆయన. "నాకేదో భయంగా వుందండీ. వాడు ఎలా వున్నాడో, ఏమిటో" భయంగా అంటోంది ఆవిడ. "కొంచెం ధైర్యం తెచ్చుకో! అన్నిటికీ దేవుడే వున్నాడు. సాయంత్రం సుందరాకాండ పారాయణకు వెళ్దాము" భార్యను ఓదారుస్తూ మెల్లిగా లోపలికి తీసుకెళ్తున్నారు ఆయన. ఇదంతా వింటున్న విహారి మనసు బరువెక్కింది. సుమారు ఎనిమిది నెలల క్రితం వాళ్ళ అబ్బాయి డబ్బు సంపాదన ఎక్కువగా వుంటుందని ఏదో కంపెనీలో చేరి ఇరాక్ లో reconstruction work కోసం అక్కడికి వెళ్ళాడు. అప్పటినుండీ ఇక్కడ వీళ్ళిద్దరికీ మనశ్శాంతి లేదు. పాపం, డబ్బు ఇబ్బందులు మనిషి చేత ఏ పనైనా చేయిస్తాయి అనుకుంటూ విహారి ముందుకు సాగాడు.

కొంచెం దూరం నడిచిన తర్వాత శ్రీలత వాళ్ళమ్మతో ఎక్కడికో వెళ్తూ కనిపించింది. చేతిలో సంచీలు వున్నాయి, బహుశా బజారుకేమో! వాళ్ళ మాటలు వినిపించేంత దగ్గరగా వాళ్ళ వెనకాల నడవటం మొదలెట్టాడు. "నాన్నకి నువ్వన్నా చెప్పమ్మా! ఇప్పుడు నా పెళ్ళికి అంత

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

OPEN - Monday to Saturday
Weekends & Evenings Available

By Appointment Only
Most Insurances Accepted

Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

**DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP**

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ
Chairperson, JFK Memorial Hospital, Edison, NJ
- Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates well versed in several languages***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. APARNA BHAMIDIPATI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. SHALINI NAGARAJAN

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospital |
| Edison: | John F. Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

230 Route 18 North
East Brunswick, NJ 08816
(732) 545-6005

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

తొందర ఏం వచ్చింది? నేను బావ కోసం wait చేస్తాను" మెల్లిగా అంటోంది శ్రీలత. "వాడెప్పుడొస్తాడో ఏమిటో, సరిగ్గా వాళ్ళు చెప్పటం లేదు. స్వంత అన్నయ్యే అయినా వాళ్ళకి మన సంబంధమే చేసుకోవాలని అంతగా వున్నట్లు లేదు. ఈ పరిస్థితుల్లో ఎంత కాలమని ఇలా ఏదీ ఖచ్చితంగా తెలియకుండా ఎదురుచూస్తాం అని మీ నాన్న అభిప్రాయం" అంటోంది విడ. వీళ్ళిద్దరి మధ్యా నేను నలిగిపోతున్నాను, ఆడపిల్లని కనటం తప్పయిపోయింది అనుకుంటోంది ఆవిడ. బావ తప్పకుండా వెనక్కి వచ్చి తననే చేసుకుంటానని తనకి వాగ్దానం చేసాడు, ఈలోపు నాన్నని ఆపటం ఎలా అనుకుంటూ శ్రీలత ఆలోచిస్తోంది. ఈలోపల పక్క వీధిలోని బజారువైపు ఇద్దరూ తిరగటంతో విహారి ఇక వారిని వదలి తనదారి పట్టాడు. వాళ్ళ బావ గురించి ఇలా ఎదురు చూస్తూవుంటే ఈ శ్రీలత సంగతి చివరికి ఏమవుతుందో అనుకుంటూ ఆలోచిస్తూ చాలా దూరమే వచ్చాడు విహారి. ఎదురుగా పార్కు కనిపించింది. 'అమ్మయ్య, కాస్త ఇక్కడ ఆగి సేద తీసుకోవచ్చు' అనుకుంటూవుంటే అక్కడ రుక్మిణి, మధుకర్ కనిపించారు. 'ఈ వేళప్పుడు ఇక్కడ వీళ్ళేం చేస్తున్నారు?' అనుకుంటూ ఒక గులాబీ గుబురు వెనక నక్కాడు.

"అయితే ఎప్పుడు రమ్మంటావు నన్ను? పెట్టంతా సద్దుకుని సిద్ధంగా వున్నాను సుమా!" అల్లరిగా అంటోంది రుక్మిణి. మధుకర్ helpless గా చూసాడు ఆమె వైపు. "అస్తమానూ అల్లరి పనికి రాదు రుక్కూ! జీవితంలో కనీసం అప్పుడప్పుడైనా కాస్త సీరియస్ గా వుండాలి" కొంచెం చికాకుగా అన్నాడు.

"అల్లరి కాదు. సీరియస్ గానే అడిగాను. ఎప్పుడు రమ్మంటావు మరి?" మళ్ళీ రెట్టించింది రుక్మిణి.

"అన్నీ వదిలేసి లేచిపోవటం నువ్వు అనుకుంటున్నంత తేలిక కాదు. ఎన్నో లోచించాలి. మా ఇంట్లో అంతా చాలా హడావిడిగా వుంది. మా చెల్లెలు పెళ్ళి ఇంక నెల రోజుల్లోకి వచ్చింది. ఇప్పుడు మనం ఏమన్నా తొందర పడ్డామంటే దాని పెళ్ళి ఆగిపోయే ప్రమాదం వుంది" భయంగా అన్నాడు మధుకర్.

"ఏమీ ఆగిపోదు. అసలు నువ్వు అనవసరంగా అనుమానపడుతున్నావు కానీ నా సంగతి తెలిస్తే మీవాళ్ళు నువ్వనుకుంటున్నట్లు వద్దని గొడవ చేయకుండా వెంటనే ఒప్పుకుంటారు. అసలే నేనంటే ఆంటీకి చాలా ఇష్టం కూడాను. ఒక్కసారి చెప్పి చూడు" అంది రుక్మిణి. సీరియస్ గా అంటోందో, జోక్ గా అంటోందో తెలియలేదు అతనికి.

"రుక్కూ! నీకు మతి పోయినట్లుంది. నిప్పులు కడిగే ఆచారవంతులైన మావాళ్ళు వేరే కులానికి సంబంధించిన నిన్ను కోడలిలా ఎప్పటికీ అంగీకరించరు. అయినా తెలిసిన అమ్మాయిలాగా మంచిపిల్లవని నిన్ను ఇష్టపడటం వేరు. కోడలిగా నిన్ను అంగీకరించి మా కుటుంబంలోకి ఒక ముఖ్యమైన సభ్యురాలిగా ఆహ్వానించటం వేరు. అసలు అయినా నాదే తప్పు. పెద్దవారు ఒప్పుకోరని ముందే తెలిసినప్పుడు, పెద్దవారిని ఎదిరించే సాహసం లేనప్పుడు మన ప్రేమను మొగ్గలోనే తుంచేయవలసింది. ఇంత దూరం తేకుండా వుండాల్సింది" తప్పు చేసినట్లు అన్నాడు మధుకర్.

"ఈ పిరికితనమే వద్దన్నాను. సరేలే, నీకేదో ధైర్యం మందు నూరి పోసి నీ భయం రోగానికి కాస్త వైద్యం చేయాలనుకుంటే అసలుకే మోసం వచ్చేటట్లుంది. మనం ముందు అనుకున్నట్లు మీ చెల్లెలు పెళ్ళయేదాకాగి తర్వాతే మనం కూడా గుళ్ళో పెళ్ళి చేసేసుకుందాంలే! తీరా పెళ్ళయిపోయిన తర్వాత మీవాళ్ళే కాదు, ఎవ్వరూ ఏమీ అనలేరు. ఈలోపు లేనిపోనివి ఊహించుకుని ఉత్తగా tension పెంచుకోకు" ప్రేమగా ధైర్యం చెప్తూ అంది రుక్మిణి. వాళ్ళు ఎప్పుడో వేసుకున్న plan ని ఇంకోసారి గుర్తు చేసి మనిద్దరి పెళ్ళి విషయం మరిచిపోకు సుమా అని మరొక్కసారి indirect గా హెచ్చరించింది.

"సరే, ఇంక నేను వెళ్తాను. అవతల చేయాల్సిన పెళ్ళి పనులు చాలా వున్నాయి" అంటూ మధుకర్ వెళ్ళటానికి సిద్ధం అవటంతో విహారి కూడా మెల్లిగా వారిద్దరి కంట పడకుండా అక్కడ నుండి బయటకు కదిలాడు. 'మధుకర్, కుర్రవాడైనా కొంచెం బాధ్యతగానే - లోచిస్తున్నాడు మరి. ఈ రుక్మిణి, ఆడపిల్ల అయినా, అమ్మో, ఎంత తెగువగా వుంది! అసలు ఈ రోజుల్లో ఆడపిల్లలందరూ ఇలాగే వుంటున్నారా? భయం, సంకోచం అన్నవి బొత్తిగా లేవు సుమా! మగవాడికుండాల్సిన చొరవ, చాకచక్యం వాళ్ళే చూపించేస్తున్నారు. ఇంక వాళ్ళకి సహజంగా వుండాల్సిన బెరుకు, బిడియం ఏమయిపోతున్నాయో మరి' అనుకుంటూ విహారి నడుస్తూ వుండగానే సంధ్య వాలటం మొదలయింది. పగలంతా ఆఫీసులు, పనులు అంటూ తిరిగిన వాళ్ళందరూ మెల్లిగా వారివారి ఇళ్ళకు చేరుకుంటున్నారు. చిరుచీకట్లు నెమ్మదిగా అలుముకుంటున్నాయి. విహారి అనుకోకుండా ఊరి చివరి దాకా వచ్చేసాడు. 'అబ్బా, చాలా దూరం వచ్చేసానే' అనుకుంటూ చూస్తే ఎదురుగా గోపాల్ వాళ్ళ ఇల్లు కనిపించింది. 'గోపాల్ వాళ్ళు ఇంట్లో లేనట్లుంది' ఇంటికి వేసివున్న తాళాన్ని చూస్తూ అనుకున్నాడు. ఇంతలో మేడ మీద ఏదో చిన్న వెలుతురు లాంటిది కనిపించింది. 'చిత్రంగా వుందే! సింహద్వారానికి బయట తాళం వేసి వుండగా ఇంట్లో మేడ మీద లైటు వెలుగుతోందేమిటి?' అనుమానంగా అనుకుంటూ వెనక వైపు మెట్లు ఎక్కి పైకి వెళ్ళాడు విహారి. కిటికీ లోంచి లోపలికి తొంగి చూసి ఒక్కసారి చాలా శ్చర్యపోయాడు. లోపల గోపాల్ టేబిల్ మీద ఏదో building blue print లాగా వుంది, దాన్ని పరిచి చుట్టూ వున్న ముగ్గురు మనుషులతో ఏదో నెమ్మదిగా చెప్తున్నాడు. బయట బాగా గాలి వీచటం మొదలయింది. ఉరుములు, మెరుపులు మొదలయినాయి. 'వాన వచ్చేలాగా వుంది మళ్ళీ. ఈ వాన ఒకపట్టాన వదిలేటట్లు లేదు' అనుకుంటూ విహారి కిటికీ దగ్గరే ఒకవేళ వాన పడితే తడవకుండా నించున్నాడు. గాలి హోరులో గోపాల్ మాటలు అతనికి స్పష్టంగా వినిపించటం లేదు. "ఇదుగో, ఇది bank కి వెనక వైపు నుండి దారి. మనం ఇక్కడ నుండి వెళ్ళాలి లోపలికి. అక్కడ పని చేసే వారికి తప్ప


Make every moment precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

వేరేవారికి లోపలికి వెళ్ళటానికి లేదు. కానీ వాళ్ళ door security code ఎలాగో కష్టపడి సంపాదించాను నేను. ముందు వైపు కంటే వెనక వైపు నుండి వెళ్ళటం తేలిక. లోపలికి వెళ్ళగానే ఎదురుగా కౌంటర్లు వుంటాయి. అవన్నీ దాటి వెళితే వాటన్నిటి వెనక కుడి వైపు security safe వుంటుంది. మీలో ఒకరు అక్కడే ఆగిపోయి ఇంకొకరు నాతో లోపలికి రావాలి. ఒకవేళ......" గోపాల్ ఇంకా ఏదో అనబోతోంటే ఎక్కడో పిడుగు పడినట్లు పెద్దగా శబ్దం అయింది. గాలి ఇంకొంచెం ఎక్కువైంది. గాలి వేగానికి కిటికీ తలుపులు కొట్టుకోవటం మొదలెట్టాయి. గోపాల్ కిటికీలు మూయటానికి కిటికీకి దగ్గరగా రావటంతో విహారి ఒక్క వూపులో కిందికి దూకి వారి కంట పడకుండా గబగబా బయటకు నడిచాడు. దిగ్భ్రమలోంచి ఇంకా తేరుకోలేదు అతను. 'అయితే ఇదన్న మాట గోపాల్ చేస్తున్న ప్లాను. ఇంట్లో ఎవ్వరూ వున్నట్లు లేదు. అందుకే బయట తలుపుకి తాళం వేసి వుంది. ఇలాంటి అవకాశాన్ని అనువుగా తను ప్లాను వేసుకోవటానికి ఉపయోగించుకుంటున్నాడు గోపాల్. ఏదో చిన్న చిన్న shoplifting కేసులలో గోపాల్ ఇదివరకు ఇరుక్కోవటం విహారికి తెలుసు. కానీ ఇప్పుడు అతను చేయబోయే పని వాటన్నిటినీ మించిన పెద్ద నేరం. పట్టుబడితే పెద్ద శిక్ష పడే అవకాశం వుంది. అయినా అతనికి ఇదేం బుద్ధి? ప్రజల సొమ్ము దోచుకోవాలని చూస్తున్నాడు? ఈ నేరాన్ని ఎలా పటం? విహారి ఇలా ఆలోచిస్తూ వెళ్తున్నాడు.

ఆలోచనలలో పడి అతను చెరువు దగ్గరకు రావటం గమనించలేదు. చాలా మంది జనం గుంపులు గుంపులుగా నడవటం చూసాడు. ఎక్కడ వానలో తడుస్తామో అనుకుంటూ గబగబా అడుగులు వేస్తున్నారు అందరూ. సుందరాకాండ పారాయణం ఇవాళే ఆఖరు రోజు. గుడికి ఇవాళ ఆంజనేయుడే వస్తున్నాడేమో. అందుకే ఇంత పెద్ద గాలి దుమారం వస్తోంది అనుకుంటున్నారు అందరూ. వింటున్న విహారికి అర్థం అయింది ఈ జనం అంతా ఎక్కడికి వెళ్తున్నారో. చెరువుకి అవతలి వైపున వున్న ఆంజనేయస్వామి గుడికి వెళ్తున్నారు అందరూ. విహారి మెల్లిగా చెరువుకి ఇవతలి వైపు నడవటం మొదలెట్టాడు. రకరకాల లోచనలు మళ్ళీ అతన్ని చుట్టుముడుతున్నాయి. ఇవాళ పొద్దుటి నుండీ ఎందరినో చూసాడు. వారివి ఎన్నో సమస్యలు విన్నాడు. కానీ ఒక్కదానికీ అతనికి సమాధానం దొరకలేదు. అన్నీ ప్రశ్నలుగానే మిగిలిపోయాయి. భవిష్యత్తులో ఈ ప్రశ్నలకి ఎటువంటి సమాధానాలు వస్తాయో తెలియదు. నిరంజన్ సుశీలని మరిచిపోయి సుధని ప్రేమించగలడా? వారిద్దరి సంసారం సంతోషంగా నడుస్తుందా? సుశీలకి వేరే ఎవరితోనన్నా పెళ్ళి కుదురుతుందా? వైదేహి మాటలు విని ప్రసాదు ఇప్పటికైనా సినిమాల పిచ్చి, డబ్బు పిచ్చి వదులుకుంటాడా? లేక ఎప్పటిలాగానే భార్య మాటలు పెడచెవిని పెట్టి సినిమా తీస్తాడా? ఒకవేళ తీసినా అది hit అవుతుందా? లేక flop అయి వున్న డబ్బంతా కూడా పోయి ఇంకా అప్పుల్లో మునిగి పూర్తిగా దివాలా తీస్తాడా? శివరాం, సుమతి గార్ల అబ్బాయి క్షేమంగా ఇరాక్ నుండి తిరిగి వస్తాడా? శ్రీలతకి ఆమె ఆశిస్తున్నట్లు వాళ్ళ బావతోనే పెళ్ళవుతుందా? రుక్మిణి, మధుకర్ చివరికి లేచిపోయి పెళ్ళి చేసుకుంటారా? రుక్మిణి ధైర్యంగానే వుంది. మరి మధుకర్ కూడా తెగువ తెచ్చుకుంటాడా? ఛాందసులైన అతని తల్లిదండ్రులు దీనికి ఎలా react అవుతారు? గోపాల్ అనుకున్న ప్లాను ప్రకారం ఆ bank దోపిడీ ఏదో నిజంగానే చేస్తాడా? నిజంగానే బాంక్ ని దోచేస్తాడా లేక పట్టుబడి జైలు పాలవుతాడా? ఇవన్నీ ప్రశ్నలే! వీటికి సమాధానాలు భూత, భవిష్యత్ వర్తమానాలు తెలిసిన ఒక్క సర్వాంతర్యామికి తప్ప ఇంకెవరికీ తెలియవు. తమలాంటి వారు భవిష్యత్తు కోసం ఎదురు చూడటం తప్ప ఏమీ చేయలేరు.

ఇలా లోచనలలో పూర్తిగా మునిగిపోయిన విహారి పయనం అలా సాగుతూనే వుంది. చివరికి మెల్లిగా పొద్దున్న తను బయలుదేరిన ప్రదేశానికే చేరుకున్నాడు. తన కారు ఇంకా అక్కడే వుంది. చుట్టూ జనం మూగి వున్నారు. "పొద్దున్నే భార్యకి బిడ్డ పుట్టిందని తెలియగానే హడావిడిగా hospital కి బయలుదేరాడట. దారిలోనే ఈ ఘోరం జరిగిపోయింది" అంటున్నారు ఒకరు. "రాత్రంతా భార్యతో పాటు hospital లోనే వున్నాడట. అప్పుడే ఇంటికి వచ్చాడట. కొంచెం కునుకు పడుతూవుంటే కబురు వచ్చిందట భార్యకి పురుడు వచ్చిందని. నిద్ర సరిగా లేకపోవటం వల్ల కునికిపాట్లు పడుతూ drive చేసాడేమో! అందుకే చెట్టుకి గుద్దేసాడేమో!" అంటున్నారు ఇంకొకరు. "పాపం, పసిపిల్ల పురిటిలోనే తండ్రిని పోగొట్టుకుంది. భార్య, పాపం, ఆమె దుఃఖం ఎవరు తీర్చగలరు?" అంటున్నారు మరొకరు. అంతా హడావిడిగా, గలభాగా వుంది. "పొద్దుననగా accident అయితే ఇంతదాకా ఎవరికీ తెలీదేమిటి?" అని ఎవరో అడుగుతూంటే "దగ్గర దోవ అని విహారి ఇటు వచ్చాడు కానీ అసలు ఎవ్వరూ ఇటువైపు రారు కదా! అసలే చీకటి, అందులో వాన, దోవ సరిగ్గా కూడా లేదు. అందులో రోడ్డు మధ్యలో ఈ పెద్ద చెట్టొకటి, దారిపోయేవారికి అడ్డుగా. అసలు దీనివల్లే accident జరిగి వుంటుంది" అని ఇంకొకరు సమాధానం చెప్తున్నారు. ఇంతలో పోలీసులు వచ్చారు. "జరగండి. అడ్డు లేవండి" అంటూ దారి చేసుకుని గుంపులో జొరబడి కారుని తీసికెళ్ళే ప్రయత్నాలు చేస్తున్నారు.

విహారి మౌనంగా అంతా విన్నాడు. అంతా వింటూంటే చాలా బాధగా అనిపించింది. పోలీసులు కారు లోంచి తన శరీరాన్ని బయటకు తీస్తుంటే చేష్టలుడిగినవాడిలా చూస్తూ వుండిపోయాడు. ఎంతో ఉత్సాహంగా భార్యాబిడ్డలని చూడటానికి వెళ్తున్నాడు. ఇంతలోనే ఇలా ముంచుకు వచ్చింది. తను ఎటూ కాకుండా అయిపోయాడు. ఇప్పుడు తను తనవారికి లేడు. పరోక్షంగా అన్నీ చూడగలడే కానీ ప్రత్యక్షంగా వారికి ఏమీ చేయలేడు. ఇవాళ ఉదయం నుండీ ఏవేవో సంఘటనలు ఒకదాని తర్వాత ఒకటి జరుగుతూ తనని ఉక్కిరిబిక్కిరి చేసేసాయి. కనీసం ఇప్పుడన్నా భార్యాబిడ్డలని చూసుకోవాలి అనుకుంటూ రివ్వున ఎగిరాడు విహారి.

## Missing in TFAS Roster!!!

**Telugu Jyothi sent to the following was returned by the post office. Let us know the address if anyone knows them.**

APPALARAJU, SRIKANTA, LANGHORNE, PA 19047
BHAGAVATHULA, VEERABHADRA RAO,SOMERSET,NJ
BHANDARU, R.K. MURTHY, CARY, NC 27513
ERRAMILLI, SHYAM SUNDER, RINDGE, NH 03461
GAJULA, RAJENDRA PRASAD, DALLAS, PA 18612
GULIVINDALA, VAIKUNTA M, ALLEN, TX 75002
HEMA AKULA, SOMERSET NJ 08873
JAKKAMPUDI, VENKATESWARLU, FLUSHING, NY
KODUKULA, KRISHNA, MOUNTAIN VIEW, CA 94041
KOTEPALLI, ANJAIAH, WOODBRIDGE, NJ 07095
MALLADI, MURTHY, HAMILTON, NJ 08690
MANDAPAKA, ANIL, EASTON, PA 18042
MANIKONDA, VENKATA C, FLUSHING, NY 11355
MIRIYALA, VIJAY KUMAR, BRIDGEWATER, NJ 08807
PALURI, ANAND, BRIDGEWATER, NY 08807
POTHINI, JAYASHEELA, POUGHKEEPSIE, NY 12603
REDDI, VASAVI, FRANKLIN PARK, NJ 08823
REDDY, ANITA, MADISON, NJ 07940
SANNIDHI, RAMAKRISHNA, EAST BRUNSWICK, NJ
TIRUMALA, RAJESH, JACKSON, NJ 08527
VASIREDDY, SRIKANTH, DAYTON, NJ 08810

**Individuals listed below have incorrect address in our records or expired membership. Let us know the address if anyone knows them. Expired membership can be renewed by contacting TFAS Membership Services: membership@tfas.net**

ADEM, PRADEEP, WARREN, NJ 07059
ADIREDDY,VIJYA, MORRISVILLE, PA 19067
ALURU, SATYA, WOODBRIDGE, NJ 07095
AMBATI, RAJASEKHAR, SOMERSET, NJ 08873
AMIRICHETTY, SATHYANARAYANA, JERSEY CITY, NJ
ANNAMANENI , RAVI, EAST BRUNSWICK, NJ 08816
BASHYAM, DAMODARAM, EDISON, NJ 08817
BHARATULA , SAINATH, EDISON, NJ 08820
CHAGANTI , SEETA, HILLSIDE, NJ 07642
CHANDUPATLA, SRI, WEST WINDSOR, NJ 08550
CHERUKURI S.R., BATTLE CREEK, MI 49017
DEVARKONDA, RAGHURAM, HACKENSACK, NJ 07601
DIKSHIT, VENKATESH, KENDALL PARK, NJ 08824
DOGIPARTHI, SUNITA, LEVITTOWN, PA 19056
GABBETA, JAGDESH, BRIDGEWATER, NJ 08807
GANESH, RAMALINGAM, PLAINS BORO, NJ 08536
GAVINI, GOPIKRISHNA, PLAINSBORO, NJ 08536
GHANDIKOTA, SANJAY, EDISON, NJ 08820
JONNADA, PADMA, FARMINGTON, NM 87401
JONNALAGADDA, HEMA, DEPTFORD, NJ 08096
KALLURI, SRINIVASA RAO, EAST BRUNSWICK, NJ
KANT, RAJ M, MOORESTOWN, NJ 08057
KANTAMNENI, RAJAGOPAL, EDISON, NJ 08817
KOMMAJESULA, HARISHA, MANMOUTH JUNCTION, NJ
KONDA, RITA, SCOTCH PLAINS, NJ 07076
KORAPATI, KRISHNA RAO, TEANECK, NJ 07666
KORLIPARE, SATYA, DIXHILLS, NY 11746
KUDARAVALLI, SRINIVAS, MOUNT LAUREL, NJ 08054
KURAGANTI, PHANINDRA/LAKSHMI, EDISON, NJ 08820
KURBALAKOTA , SATYANARAYANA, RICHLAND, WA
LANKA, PUSHYAMI, SPRINGFIELD, NJ 07081
MADDALI, RANGACHARYULU, EULESS, TX 76039
MAHANKALI, SRINIVAS/BHAVANI, FOREST HILLS, NY
MALLAMPALLI, SASHIDHAR, EAST WINDSOR, NJ
MANDAVA , SOBHA, MONROE TWP, NJ 08831
MARISETTI , SUDHEER/SUJANI, PISCATAWAY, NJ 08854
MEDICHERLA, JAGAN, SOMERSET, NJ 08873
MEDIDI, SUBHAKAR, TAMPA, FL 33637
MEKA, RAMA RAO, WEST POINT, GA 31833
MEKALA, SATYANARAYANA, FREEHOLD, NJ 07728
MONDUKURI, KIRAN, FOREST HILLS, NY 11375
NAGUBANDI, SRIKAR, STATEN ISLAND, NY 10314
NARASIMHA RAO, KOPPARAPU, BERKELEY HTS, NJ
NEPPALA, SUBBARAYUDU, PARAMUS, NJ 07652
NIDAMARTI, SANTOSH, WOODBRIDGE, NJ 07095
NISHADHAM, RAMA KRISHNA, SOMERSET, NJ 08873
PALYAM, VENUGOPAL, EDISON, NJ
PATIBANDA, SRINIVAS/HEMA, BELL MEAD, NJ 08854
PAUCHURI, SRINIVAS, LAURENCE HARBOR, NJ 08879
PENUMARTHI, SASIKALA, TUCKER, GA 30084
PERI, DIWAKAR, SOUTH RIVER, NJ 08882
PISIPATY, VIJAY, EDISON, NJ 08820
PRAKASA RAO, M. S. , BALLWIN, MO 63011
PRASAD, RAGHAVENDRA, GARLAND, TX 75043
PRATURI, THIRUMALA, MONROE TOWNSHIP, NJ 08831
RAMALINGAM, GANESH/UMA, PLAINS BORO, NJ 08536
RAMANJULA, VALLURU, STATE COLLEGE, PA
RAO, K.R., BRANDON, MS 39042
RAYCHAKONDA, RAMANAMURTHY, PRINCETON, NJ
REDDY, NAGENDRA, SCOTCH PLAINS, NJ 07076
REDDY, VIDYA, LAWRENCEVILLE, NJ 08648
SAMALA, RAMAIAH, CHICAGO, IL 60610
SEPURI, RAVEENDRANATH, SOMAERSET, NJ 08873
SESHADRI, PRASANNA, NEWARK, NJ 07104
SODAGAM, VINENDER, BUDD LAKE, NJ 07820
SUDIGALA, RAMESH, FRANKLIN PARK, NJ 08823
SURAMPUDI, PRASAD, HILLSBOROUGH, NJ 08502
SURI, SRINIVAS, FREEHOLD, NJ 07728
TANGIRALA, SYAM, FORDS, NJ 08863
TANUKU, NAGASWARARAO, NANUET, NY 10954
THAKUR, SARITA, MILBURN, NJ 07041
THOGA, VISHWAM, EDISON, NJ 08820
TUMULURI, VIDYASAGAR, CARMEL, IN 46032
VADDAMANI, CHANDRASEKHAR, SAN JOSE, CA 95125
VADDI, DURGA PRASAD, NEW TOWN, PA 18940
VASIREDDY, SRINIVAS, HOLMDEL, NJ 07733
VEERAMACHANENI, RAO, SEARINGTON, NY 11507
VOJJALA, RAJESWAR, EDISON, NJ 08820
VUTHOORI, KASINATH, TENECK, NJ 07666
YALAKA, MALLIKARJUN, KENDALL PARK, NJ 08824
YARLAGADDA, VEERABHADRA, CHERRY HILL, NJ
YELLAPRAGADA, SAILAJA, CLAREMONT, CA 91711
YERRAMILLI, PADMAVATI, SYOSSET, NY 11791

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**Our Services Include**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**
**Emergencies seen promptly**
Convenient Hours
Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.

Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500